## పట్టణాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి





జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

16లో..


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 27, జూన్ 2024 | 16 పేజీలు




## ఇక ప్రత్యేక అధికారుల పాలనే

2 లో..

**జూలై 4న ముగియనున్న పదవీకాలం**

**జన గణనకు బీసీ సంఘాల డిమాండ్**

**ఎన్నికల నిర్వహణకు మరికొంత సమయం**

**ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్ళనున్న మండల, జిల్లా పరిషత్‌లు**

**ప్రభాతవార్త, సూర్యాపేట:** గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. ఏడాది ఫిబ్రవరి 2 నుండి గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారుల ఆధీనంలో ఉన్నాయి. ఎన్నికలు ఇప్పట్లో జరిగే పరిస్థితి కనిపించకపోవడంతో మరి కొంతకాలం ప్రత్యేక అధికారులే గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. వరుస ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను కొంత కాలం పాటు వాయిదా వేసేందుకే నిర్ణయించింది. అక్టోబర్ నవంబర్ మాసాల్లో నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో మండల పరిషత్, జిల్లా పరిషత్ సభ్యుల పదవీకాలం కూడా జూలై 4తో ముగియనుంది.



### అంతర్‌రాష్ట్ర మాదక ద్రవ్యాల

## ముఠా అరెస్టు

**చౌటుప్పల్, జూన్ 26 ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద అంతర్ రాష్ట్ర మాదక ద్రవ్యాల సిండికేట్ వ్యాపారలు ముఠాను ఎల్‌బి.నగర్ ఎస్‌ఓటి పోలీసులు ఛేదించారు. పక్కా సమాచారం మేరకు టోల్‌గేట్ వద్ద బుధవారం వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో రెండు కార్లల్లో నిషేదిత 280 కిలోల గంజా వాటి విలువ సుమారు రూ.80.30 లక్షలది పట్టుకున్నారు.

2లో..

**భువనగిరి, ప్రభాతవార్త:** పరిపాలన సౌలభ్యంలో భాగంగా గత ప్రభుత్వం గత తొమ్మిదేండ్ల క్రితం మండల వ్యవస్థకు అంకురార్పణ చేసింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో నేటికి తాత్కాలిక భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలను నిర్వహిస్తున్న సంఘటనలు భువనగిరి జిల్లా పరిధిలోని మోటకొండూర్, అడ్డగూడూరు మండలాలలో నెలకొన్నాయి.

## తాత్కాలిక భవనాల్లోనే ఇంకెన్నాళ్ళు!




- ఇరుకు గదుల్లో ఇబ్బంది పడుతున్న అధికారులు
- ప్రజలకు తప్పని తిప్పలు
- నిధుల కోసం తప్పని నిరీక్షణలు

2 లో..

## కుదింపు వైపే అడుగులు వేస్తున్న ప్రభుత్వం




2 లో..

2 లో..

**గుండాల, ప్రభాతవార్త :** ఆర్థిక పరిపుష్టి కల్పించి వ్యవసాయ రైతాంగాన్ని పండుగ చేసుకునేలా గత ప్రభుత్వం రూపొందించిన రైతు బంధు కార్యక్రమానికి సమూల మార్పులకు శ్రీకారం చుట్టే వైపు అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుంది. ప్రతి సీజన్‌లో సేద్యానికి ముందే ఎకరాకు రూ.5వేల చొప్పున పట్టదారి పాస్‌పుస్తకాల్లో భూముల రికార్డులు కలిగిన మేరకు ఎకరాకు రూ.5వేల చొప్పున గత 12 సీజన్‌లుగా అందిస్తూ ప్రభుత్వం వచ్చింది.

**కుదేలుకానున్న అన్నదాతలు**

**కొందరికే పరిమితం కానున్న రైతుబంధు**

**అభిప్రాయ సేకరణపై ఆందోళనలు**

**పెదాలు విరుస్తున్న అన్నదాతలు**

# ఇక ప్రత్యేక అధికారుల పాలనే

మొదటి పేజీ తరువాయి

దీంతో ప్రస్తుతం ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వం సుముఖంగా లేకపోవడంతో ప్రత్యేక అధికారులను నియమించేందుకు చర్యలు తీసుకుంటుంది. మరో వారేం రోజులు గడువు ఉండడంతో ప్రత్యేక అధికారులను నియమించేందుకు ప్రభుత్వము కసరత్తు ప్రారంభించింది. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. 475 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 23 మంది జడ్పిటీసీలు, 213 మంది ఎంపీటీసీలు, 23 మంది ఎంపీపీలు ఉన్నారు. వీరందరి పదవీ కాలము జూలై 4తో ముగియనుంది. నల్లగొండ జిల్లాలో 31 మండలాలు ఉన్నాయి. 31 మంది జడ్పీటీసీలు, 349 మంది ఎంపీటీసీలు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఉన్నాయి. 17 మంది జడ్పీటీసీలు, ఎంపీపీలు ఉన్నారు. 168 మంది ఎంపీటీసీలు ఉన్నారు. వీంరదరి పదవి కాలము పూర్తి కానుంది. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు, యాదాద్రి భ/వనగిరిలో జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇప్పటికే ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న గ్రామపంచాయతీలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నాయి. మండల పరిషత్తు, జిల్లా పరిషత్తులు కూడా వారం రోజుల్లో ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళుతుండడంతో మరినిన సమస్యలు ఉత్పన్నం కానున్నాయి. బీసీల కుల గణన పూర్తయిన తర్వాతే రిజర్వేషన్లు ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు బీసీ కులగణన చేస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసింది. దీంతో స్థానిక సంస్తల ఎన్నికలు మరింత ఆలస్యం కానున్నాయి. 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీలు డిమాండ్ చేస్తున్నాయి. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావడానికి సమయం పట్టనున్నందున ఎన్నకలు అక్టోబర్, నవంబర్ మాసాల్లో జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంబమైంది. రిజర్వేషన్లపై చర్చ కొనసాగుతుంది. ఇది ఇలా ఉండగా బీఆర్ఎస్ నుండి గెలిచిన పలువురు జడ్పిటీసీలు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్‌లు, డైరెక్టర్లు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి మరికొందరు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు సన్నద్ధమవుతున్నారు. సమయం తీసుకొని ఎన్నికలు నిర్వహించినప్పటికీ సత్తా చాటి కాంగ్రెస్ అధిపత్యాన్ని నిలుపుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవము తీసుకొచ్చేలా పావులు కదుపుతుంది. ఇప్పటికే శాసనసభ, లోక్సభ, ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎంతోమంది బీఆర్ఎసన నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న సంగతి తెలిసిందే. సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తున్నారు. వామపక్షాలు కూడా స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జతకట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. శాసనసభ, లోక్‌సభ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఇచ్చినట్లుగానే వామపక్షాలు కాంగ్రెస్ వెంట నడువనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి బీఆర్ఎస్ కొంత గడ్డు కాలాన్ని ఎదుర్కోక తప్పదు. బీజేపీ కూడా గ్రామాల్లో ఇప్పుడిప్పుడే పుంజుకుంటుంది. బీజేపీ కూడా అభ్యర్థులను రంగంలో దింపనుంది. గ్రామాల్లో స్థానిక సంస్థల హడావుడి వివిధ రాజకీయ పార్టీల నాయకుల్లో మొదలైంది. మరో మూడు నాలుగు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటినుంచి క్షేత్రస్థాయిలో పక్కా వ్యూహంతో ఆయా పార్టీల నాయకులు ముందుకెళ్తున్నారు.

# కుదింపు వైపే అడుగులు వేస్తున్న ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉంటే ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును రైతు భరోసాగా మార్చడమే కాకుండా ఎకరాకు రూ.10వేలకు బదులు రూ.15వేలకు పెంచి రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్యాబినెట్ సమావేశాల్లో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కాగా రైతు బంధు పేరుతో అనరులకు కోట్లాది రూపాయలు అందుతున్నాయన్న ఆరోపణలపై దృష్టి సారించిన ప్రభుత్వం రైతుభరోసా పంపిణీ కార్యక్రమాన్ని కుదించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు గ్రామాల్లో జోరుగా ప్రచారం సాగుతుంది. వాస్తవంగా చేతిల్లో చిల్లిగవ్వ లేక అల్లాడుతున్న వ్యవసాయ రైతాంగానికి అక్కున చేర్చుకుని ఆర్థిక జవసత్తాలు నింపాల్సిన అధికార యంత్రాంగం నాంచుడు ధోరణిని అవలంభిస్తుందే తప్ప క్షేత్రస్థాయిలోని వ్యవసాయ రైతాంగం ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను ప్రభుత్వానికి నివేదించడంలో కొంత నిర్లక్ష్యం చూపుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. సీజన్ ప్రారంభం అయ్యి 25 రోజులు గడిచిపోతున్నా వ్యవసాయ సేద్యానికి కావాల్సిన పెట్టుబడులను ఇవ్వాల్సిన బ్యాంకర్లు అటువైపు దృష్టి సారించకపోతుండడంతో కొంతమంది రైతులు గ్రామాల్లోని వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. గత కొంతకాలంగా రాయితీ పరికరాల వైపు దృష్టి సారించకపోవడంతో వ్యవసాయ రైతాంగం రైతు బంధు నిధులపైనే గంపెడు ఆశలు పెట్టుకుని వ్యవసాయ రైతాంగం ముందుకు సాగుతుంది. అనేక సాకులు చూపుతూ రైతు భరోసా కార్యక్రమాన్ని 5 ఎకరాల లోపే భూములు కలిగిన రైతులకే అమలు చేస్తారన్న ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతుంది. ఇదిలా ఉండగా వానాకాలం 2018 నుంచి యాసంగి 2023 నాటికి గత ప్రభుత్వం జిల్లాలో 24,63,221 మంది రైతులకు గాను సుమారుగా రూ.3097.99 కోట్ల నిధులను రైతు బంధు నిధుల కింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలుస్తుంది. 2018 వానాకాలంలో 1,78,090 మంది రైతులకు గాను రూ.204.83 కోట్ల, 2018 యాసంగి సీజన్‌లో 1,63,289 మంది రైతులకు గాను రూ.198.87 కోట్ల నిధులు వానాకాలం 2019 సంవత్సరంలో 1,72,462 మంది రైతులకు గాను రూ.216.93కోట్లు, యాసంగి 2019లో 1,39,191 మంది రైతులకు గాను రూ.153.85కోట్లు, వానాకాలం 2020వ సంవత్సరంలో 2,03,516 మంది రైతులకు గాను రూ.285.45 కోట్లు, యాసంగి 2020వ సంవత్సరంలో 2,09,662 మంది రైతులకు గాను 289.17 కోట్లు, వానాకాలం 2021వ సంవత్సరంలో 2,14,671 మంది రైతులకు గాను రూ.287.88 కోట్లు, యాసంగి 2021వ సంవత్సరంలో 2,25,112 మంది రైతులకు గాను రూ.291.97 కోట్లు, వానాకాలం 2022వ సంవత్సరంలో 2,33,782 మంది రైతులకు గాను, 293.39 కోట్లు, యాసంగి 2022వ సంవత్సరంలో 2,29,938 మంది రైతులకు గాను 2,87.050కోట్లు, వానాకాలం 2023 సంవత్సరంలో 2,44,982 మంది రైతులకు గాను రూ.294.41 కోట్లు, యాసంగి 2023వ సంవత్సరంలో 2,48,536 మంది రైతులకు గాను రూ.293.68 కోట్ల నిధులను రైతు బంధు నిధులు రైతుల ఖాతాలో జమ అయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా చేతిలో చిల్లిగవ్వ లేక బక్కచిక్కిన బక్క రైతులను ఆదుకోవాల్సిన అదికార యంత్రాంగం సీజన్‌కు ముందే చేతినిండా పెట్టుబడులు అందేలా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయకపోతుండడంతో అనేక బ్యాంకులు రైతులకు పంట రుణాలుఇవ్వడానికి క్షేత్రస్థాయిలో మొగ్గు చూపడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వాస్తవంగా క్షేథ్రస్థాయి వ్యవసాయ రైతాంగం సంక్షేమాన్ని దృష్టిలో పట్టుకున్ని ప్రభుత్వం రైతు భరోసా కార్యక్రమాన్ని కుదించే ఆలోచనలపై క్షేత్రస్థాయిలో లోతైన అధ్యాయనం జరిపిన తరువాతనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ రైతాంగం ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# అంతర్‌రాష్ట్ర మాదక ద్రవ్యాల ముఠా అరెస్టు

మొదటి పేజీ తరువాయి

నిషేదిత 280 కిలోల గంజాయి, రెండు కార్లు, మూడు సెల్‌ఫోన్లు స్వాదీనం వారి వద్ద నుంచి రెండు కార్లు, మూడు సెల్‌ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సులభంగా డబ్బులు సంపాదించాలన్న లక్ష్యంతో అక్రమంగా గంజాయిని విక్రయించే వ్యాపారం చేపట్టారు. ఎ1 ముద్దాయి బోసలే అబ్బా మచ్చింద్ర అలియాస్ మచ్చింద్ర(29), షోలాపూర్, మహారాష్ట్రకు చెందిన వ్యక్తి, ఇంటర్ వరకు చదువుకుని లారీ క్లీనర్‌గా, డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఎ-2 నిందితుడు అవినాష్ శివాజీ అలియాస్ అవి(19) దక్షిణ్ షోలాపూర్‌కు చెందిన వ్యక్తి. ఇతను ఇంటర్ చదవి చదువు మానేశాడు. ప్రస్తుతం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఎ-3 నిందితుడైన సిద్ధ రామేశ్వర్ పూజారి అలియాస్ సిద్దు(27) షోలాపూర్ సౌత్‌కు చెందిన వారు. ఇతను పదవ తరగతి వరకు చదువకున్నాడు. డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వీరంతా సులభంగా డబ్బు సంపాదించాలన్న లక్ష్యంతో గంజాయి వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు. పై ముగ్గురు వ్యక్తులు స్నేహితుడైన అజయ్ రాథోడ్‌తో కలిసి





గంజాయిని సేకరించడం, విక్రయించడం ద్వారా సులభంగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. గతంలో వారు ఒడిశా రాష్ట్రం మల్కాన్‌గిరి ఇజల్లా అలిమెల మండలం, ఆలూరికోట నుంచి గంజాయిని కొనుగోలు చేశారు. అధిక ధర కోసం వారు ప్రత్యేక ప్రణాళికను తయారు చేసి అజయ్ రాథోడ్ తేజ నలుగురు నిధులు సమీకరించి తేజకు డబ్బు చెల్లించాడు. ఈ నెల 23న ఎ-1, ఎ-2, ఎ-3 నిందితులు షోలాపూర్ నుంచి ఒడిశాలోని ఆలూరికోటకు వెళ్లారు. హైద్రాబాద్, ఖమ్మంలో రెండు కార్లుల్లో నకిలీ నంబర్ ప్లేట్లు ఉన్న ఇన్నోవా వాహనం ఎపి 28ఎఇ 5902,(అసలు నెంబర్ ఎంహెచ్.48ఎసి 5902, స్విఫ్ట్ డిజైర్ ఎంహెచ్08 ఎఎన్ 3438 వీటిని అజయ్ ఏర్పాటు చేశారు. రాథోడ్, నిందతుడు తేజ తూకంలో ఎండు గంజాయిని ఏఆర్టపు చేశాడు. ముగ్గురు నిందితులు ఒడిషా రాష్ట్రం నుంచి గంజాయిని ఎక్కించుకుని వెళ్లిపోయారు. విజయవాడ మీదుగా ఎపి, సూర్యాపేట, చౌటుప్పల్, హైద్రాబాద్, షోలాపూర్ మహారాష్ట్రకు వెళ్లెందుకు ప్రనాళికను రూపొదంఇంచారు. ఈ నెల 25వే తదీ మధ్యాహం పంతంగి టోల్‌గేట్ వద్ద పక్కా సమాచారం మేరకు ఎస్‌ఓటి పోలీసులు చౌటుప్పల్ పోలీసుల సహకారంతో అనుమానిత ఇన్నోవా, షిఫ్టా డిజైర్ కార్లను అడ్డగించారు. పైన తెలిపిన ముగ్గురు నిందితులతో పాటు నిషేదిత 280 కిలోల ఎండు గంజాను, మూడు సెల్‌ఫోన్లు, రెండు కార్లను అదుపులోకి తీసుకున్నారు. నిందితులను జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించి కోర్టులో హాజరు పర్చారు. ఈ కేసును రాచకొండ పిసి తరుణ్ జ్యోషి మార్గదర్శకంలో ఎస్ఓటి-2 డిసిపి కె.మురళీధర్ బృందంచే పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు.

## తాత్కాలిక
# భవనాల్లోనే ఇంకెన్నాళ్ళు!










మొదటి పేజీ తరువాయి

2016వ సంవత్సరంలో స్థానిక ప్రజల సౌకర్యం నిమిత్తం అప్పటి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతన మండలాలకు శ్రీకారం చుట్టడమే కాకుండా అందుకు అవసరమైన అధికార యంత్రాంగాన్ని నియమించింది. ఏండ్లు గడిచిపోతున్నా అరకొర సౌకర్యాలు కలిగిన ఇరుకు గదుల్లో ప్రభుత్వ అధికార యంత్రాంగం కొలువులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా కీలకమైన రెవెన్యూ, పోలీసు స్టేషన్, మండల పరిషత్ కార్యాలయాలు సైతం అరకొర సౌకర్యాలు కలిగిన తాత్కాలిక భవనాలతోనే సదరు అధికారులు కాలం వెల్లదీయాల్సిన దుస్థితి నెలకొన్నా అటు వైపు దృష్టి సారించే నాధుడే కరువయ్యారు. ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ సేవల నిమిత్తం మండల కేంద్రాలకు వస్తే తాత్కాలిక భవనాల్లో నిర్వహించే కార్యాలయాల సేవలను అందుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు. మోటకొండూర్ మండలంలో ఎస్సీ బాలుర వసతి గృహంలో సబ్ రిజిష్టర్, తహసిల్దార్ కార్యాలయం పాఠశాల భవనంలోనే మండల పరిషత్ కార్యాలయం నిర్వహించడంతో పాటు అద్దె భవనంలో పోలీసు స్టేషన్ నిర్వహిస్తున్నారు. అదే అడ్డగూడూరు మండలంలో అద్దె భవనంలో తహసిల్దార్ కార్యాలయం, ఎమ్మార్సీ భవనంలో మండల పరిషత్ కార్యాలయం పశువుల దవాఖన భవనంలో గత తొమ్మిదేండ్లుగా పోలీసు స్టేషన్ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. ఏండ్లు గడిచిపోతున్నా నిత్యం ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ఇరుకు గదుల్లో కొనసాగుతున్న కార్యాలయాలను తనిఖీ చేస్తున్నారే తప్ప తాత్కాలిక భవనాల్లో కొనసాగే ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించేందుకు దృష్టి సారించడం లేదు. ప్రభుత్వం ఎంతో మహోన్నత లక్ష్యంతో పల్లె ప్రజానీకానికి పరిపాలన వ్యవస్థ అందుబాటులో చేర్చేందుకు నూతన మండలాలు ఏర్పాటు చేసినప్పటికి తాత్కాలిక భవనాల్లో కొనసాగే ప్రభుత్వ కార్యాలయాల రికార్డులను భద్రపరుచుకోవడానికి సంబంధిత అధికార యంత్రాంగం సైతం పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గత తొమ్మిదేండ్లుగా అరకొర సౌకర్యాల నడుమ కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు ఏ మేరకు నిధులు మంజూరు చేసి పల్లె ప్రజలకు మెరుగైన సేవలందేందుకు ఏ మేరకు కృషి చేస్తారో వేచి చూడాల్సిందే.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

– ఎస్ఐ గోపాల్‌రావు

**నిడమనూరు, జూన్ 26, ప్రభాతవార్త:**



యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని, మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని ఎస్ఐ గోపాల్‌రావు అన్నారు. బుధవారం నిడమనూరు పోలీస్ స్టేషన్ వారి అధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బస్టాండ్ నుంచి రామాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువత యాంటీ డ్రగ్స్ వారియర్‌గా నిలిచి భవిష్యత్ నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు అకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాదని, అది చాపకింద నీరులా వ్యాప్తి చెందకుండా ముందస్తు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు అంతా యాంటి డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటి డ్రగ్స్ సోల్జర్‌గా సహకరించాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాల రవాణా, సరఫరా వినియోగాన్ని నిర్మూలించి తెలంగాణను మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేస్తుందని, రాష్టట యాంటి నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి వినియోగంతో జరిగే అనర్థాలపై వివిధ శాఖల సమన్వయంతో పోలీసు శాఖ ప్రజల్లో అవగాహన కల్పిస్తుందన్నారు. గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 8712671111కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడే వారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మాదక ద్రవ్యాల ఉచ్చులో పడకుండా మానవళిని రక్షించేందుకు, మాదక ద్రవ్యాల వాడకం లేని సమాజాన్ని సృష్టించేందుకు తమవంతు సహకారం అందించేందుకు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జోజి, మండల యువకులు, వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ మోడల్ స్కూల్, హైస్కూల్ టీచర్స్, విద్యార్థులు, అడ్వకేట్ వీరయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎంపీ రఘువీర్‌ను సన్మానించిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 26:**



నల్లగొండ లోక్‌సభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన కుందూరు రఘువీర్‌రెడ్డిని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షు లు గౌని రాజారమేష్‌యాదవ్ బుధవారం ఘనంగా సన్మానించారు. కుందూరు రఘువీర్‌రెడ్డి ప్రమాణస్వీకారం అనంతరం తెలంగాణ భవన్‌లో పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్‌నాయక్, సాగర్, దేవరకొండ నియోజకవర్గాల అధ్యక్షులు పగడాల నాగరాజుయాదవ్, కిన్నెర హరికృష్ణ, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్స్‌కు ప్రీ స్కూల్ శిక్షణ కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 26:**



అనుముల ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్స్‌కు రెండవ రోజు ప్రీ స్కూల్ శిక్షణ కార్యక్రమాన్ని సీడీపీవో గంధం పద్మావతి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీడీవో సుజాత పాల్గొని టీచర్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణను బాగా నేర్చుకొని గ్రామాలలో పిల్లల్ల మార్పు తీసుకురావాలని, పిల్లల సంఖ్య పెంచుకునేలా చూడాలన్నారు. పంచాయతీ సెక్రటరీ అధీనంలో ఒక టీంగా తయారై ప్రతి సమస్యని విలేజ్ లెవల్‌లోనే పరిష్కరించాలన్నారు. అనంతరం మిర్యాలగూడ సీడీపీవో మమత, సూపర్‌వైజర్ నజీమా మాస్టర్ ట్రైనర్లుగా అంగన్‌వాడీ టీచర్లకు అంగన్‌వాడీ బడిబాట, జూన్ నెల టైం టేబుల్, పోర్ట్ పోలియోలు, పూర్వ గణిత భావనలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ రమాదేవి, సరిత, సైదాబేగం, నాగమణి, వెంకాయమ్మ, యాదమ్మ, విజయలక్ష్మి, గౌసియాబేగం, రాజరాజేశ్వరీ, కవిత, బీసీ పవన్‌కుమార్ , అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకొండూరు రోడ్డులో బైపాస్ రోడ్డు వేసి గ్రామస్తులను ఆదుకోవాలి

**చౌటుప్పల్, జూన్ 26 ప్రభాతవార్త**



చౌటుప్పల్ పట్టణంలోని చిన్నకొండూరు రోడ్డులో గల రోడ్డును విస్తరించడంతో పాత ఊరి నివాస ప్రాంతాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, జాతీయ రహదారి నుంచి తహశీల్దార్ కార్యాలయం బైపాస్ రోడ్డు వేసి ఆదుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కచ్చీర్ వద్ద భూ నిర్వాహసితుల సమావేశం బుధవారం ఓరగంటి రాజేదంర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయం మీదుగా రోడ్డు విస్తరణ చేపట్టి పాత ఊరి నివాస ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలన్నారు. ఈ విషయాలపై మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి పాత ఊరు ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ సమావేవం ఏకగ్రీవ తీర్మాణం చేశారు. రోడ్డు విస్తరణలో ఎవ్వరికి నష్టం కాకుండా రోడ్డు విస్తరణ చేపట్టాలని సిపిఎం వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్‌కుమార్ అన్నారు. రామాలయం నుంచి ఉన్న 21 ఫీట్ల రోడ్డును యధా విధిగా ఏర్పాటు చేస్తే ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు కోల్పోతున్న బాదితులను ఆదుకోవాలని బిజెపి కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు కోరారు. అనాధిగా నివాస ప్రాంతాలను ఏర్పాటు చేసుకుని ఉంటున్న వారికి న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో బొబ్బిళ్ల శ్రీరాములు, వరగంటి మహేందర్, ఎండి.ఖయ్యూం, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, చింతకింది నర్సింహా, మామిడి రాములు, రాజపేట అశోక్, పాశం వెంకయ్య, గడ్డం రఘుపతి, చింతల తిరుమల్‌రెడ్డి, గంగాపురం శ్రీనివాస్, పడాల మల్లేశం తదితరులున్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి : ఐద్వా

**చౌటుప్పల్, జూన్ 26 ప్రభాతవార్త**




గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. చౌటుప్పల్‌లోని కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో అవా ్వరు రామేశ్వరీ అధ్యక్షతన జరిగిన ఐద్వా జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు ప్రతి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని, గత పది సం.రాల నుంచి కొత్త రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు, వితంతు పెన్షన్లు ఇవ ్వలేదని వెంటనే అర్హులైన వాళ్లందరికీ ఇవ్వాలని, పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని, గృహ లక్ష్మీ పథకం కింద ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ ఐద్వా, డివైఎఫ్ఐల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పరతుల్లో, ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, గురుకుల పాఠశాలల్లో సర్వేలు చేసి అధికారులకు విన్నవించామని, ఎలాంటి స్పందన రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు దోనూరి నిర్మల, కోశాధికారి కల్లూరి నాగమణి, బత్తుల జయమ్మ, దొడ్డి అండాలు, దెయ్యాల లక్ష్మి తదితరులున్నారు.

## యధేచ్చగా కొనసాగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

: ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడీయ రాజు

ఎలాంటి పర్మిషన్ లేకుండా బుక్స్, యూనిఫామ్స్, అమ్ముతున్న స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి




**బీబీనగర్, జూన్ 26 ప్రభాతవార్త** యధేచ్చగా కొనసాగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని, ప్రైవేటు, కార్పోరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకరావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కర్యదర్శి లావుడీయ రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల విద్యాధికారికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది అంగట్లో సరుకుగా మారుస్తూ విద్యను వ్యాపారంగా చేసుకుని ఇష్టానుసారంగా ఫీజులను పెంచుకుంటూ అమాయక తల్లిదండ్రులను మోసం చేయడం సరైంది కాదన్నారు. ఇతర రాష్ట్రాల్లో మాదిగా తెలంగాణలో సైతం ఫీజుల నియంత్రణ పట్టంను తీసుకరావాలన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో సైతం 25 శాతం రాయితీ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు లోకదాస్ పవన్, మండల కమిటీ సభ్యులు గౌతమ్, పవన్, దీక్షిత్, వంశీ, అఖిల్ తదితరులున్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.4.92 కోట్లు కేటాయింపు

– మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ



నాగార్జునసాగర్, జూన్ 26, ప్రభాతవార్తః నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ. 4.92 కోట్లు కేటాయించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ అన్నారు. బుధవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ 2024-25 బడ్జెట్‌కు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. ఈ బడ్జెట్ తీర్మానంపై కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తిరుమలకొండ మోహన్‌రావు, రామకృష్ణ, బిన్ని, అనూష, నిమ్మల ఇందిర, మంగ్తానాయక్, రమేష్ జి తదితరులు ఉన్నారు.

# రజతోత్సవాలకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలి



**కోదాడ ప్రభాతవార్త:**
జూలై 7న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిఏ మాదిగ, మాదిగ ఉప కులాల దండోరా రజతోత్సవాల విజయవంతానికై మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబు మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని రజతోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. మాదిగ దండోరా ఉద్యమం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా ఏర్పడి ఏబీసీడీ వర్గీకరణ లక్ష్యంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లే క్రమంలో ఎంతోమంది అమరులైనారని తెలిపారు. గ్రామాల్లో, మండలాల్లో, నియోజకవర్గాల్లో, జిల్లా కమిటీలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో సంఘం బలోపేతంగా ఉందన్నారు. రజతోత్సవాలకు మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొల్లె పోగు స్వామి, ఎమ్మెస్ నాయకులు పిడమర్తి బాబు, నారకట్ల ప్రసాద్, కందుకూరు నాగేశ్వరరావు, చింత వినయ్, అమరబోయిన ప్రభు, చంటి, గుండె పొంగు సిసింద్రీ, కందుకూరి తిరుపతి, కుడుముల ఎర్ర శ్రీను, పంది వెంకటి, సోంపొంగు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్ధి, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**-తహసిల్దార్ ఆంజనేయులు**

**మునగాల ప్రభాతవార్త:**
నేటి విద్యార్థి, యువత సిగరెట్లు, గుట్కాలు, గంజాయి లాంటి మత్తు పదార్థాలు వినియోగానికి దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మత్తు పదార్థాల వినియోగ నివారణ రహిత సమాజా నిర్మాణానికి కృషి చేయాలని తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల నందు, స్థానిక ప్రాథమిక వైద్యశాల నందు అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నేటి యువతపై మాదకద్రవ్యాల పంజా అనే ప్రత్యేక కార్యక్రమానికి వారు ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సరదా కోసం మాదకద్రవ్యాలు తీసుకుంటే నష్టం తపపదని, ఇలాంటి సరదాలు వద్దని సూచించారు. మాదకద్రవ్యాలు సేవించినా, కలిగి ఉన్నా చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏఎస్ఐ టి.నాగేశ్వరరావు, మునగాల పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవీందర్, డాక్టర్ పూజ, ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, మునగాల మండల పీఆర్టీయు అధ్యక్షులు కాసాని నాగేశ్వరరావు, అంబద్కేర్, ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ వెయ్యాలి

**-గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టులు పెంచాలి**

**-డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్**

**మునగాల ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండల కేంద్రంతో పాటు నేలమర్రి గ్రామాల్లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువజన సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. మెగా డిఎస్సీ ప్రకటించడంతోపాటు 25 వేల డిఎస్సీ పోస్టులు పెంచాలని అన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీకి



అనుగుణంగా గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టులను పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారందరికీ ఉపాధి అవకాశాలు చూపెట్టాల్సిన బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్, బోయిళ్ల నవీన్, నాయకులు వినోద్, సతీష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**నడిగూడెం,జూన్26, ప్రభాతవార్త :**



పెండింగ్‌లో ఉన్న విశ్రాంత ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావిళ్ళ సీతారామయ్య అన్నారు. బుధవారం త్రిసభ్య కమిటీ సభ్యులకు వినతిపత్రాలు అందజేశారు. ప్రొఫెసర్ కోదండరాం, డా.చిన్నా ఓడ్డిలను కలిసి వినతిపత్రాలు అందజేశారు. నగదు రహిత వైద్యం, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏ బకాయిలు, ఈ కుబేర్‌లో దీర్ఘకాలికంగా మంజూరుకాని బిల్లులు, 2023 వేతన సవరణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు, 398 టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు, ఇవ్వాలని తదితర సమస్యలతో వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీఆర్టీయూ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు భాగ్యమ్మ, జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిని పెంపొందించుకోవాలి : ఎమ్మెల్యే

**చిలుకూరు, జూన్ 26 ప్రభాతవార్త :** పాడి రైతులు పాల ఉత్పత్తిని పెంపొందించుకోవాలని కోదాడ ఎమ్మెల్యే నలమదఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని కొత్త చిలుకూరు ఆనంద్ పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘంలో జరిగిన వార్షికోత్సవ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు నెల్లూరి నాగేశ్వరావు సంఘ సభ్యులు ఎమ్మెల్యే పద్మావతిని చాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దొడ్డా నారాయణ రావు, ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, వైస్ ఎంపిపి జనపనేని జానకి కృష్ణారావు, ఎంపిటిసి వడ్డెపల్లి కళ్యాణి కోటేష్, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్ధన్, ఎడి పి పెంటయ్య,పశువైద్యాధికారి వీరారెడ్డి,



## కోదాడ




# మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**నడిగూడెం,జూన్26, ప్రభాతవార్త :**



అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన నడిగూడెంలో బుధవారం వివిధ శాఖల అధికారులు విద్యార్థులు, లెక్చరర్‌లు, ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. నినాదాలు చేశారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దని సూచిం చారు. డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణానికి కృషి చేయాలన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు బానిసలు అయితే జరిగే నష్టాలను తెలియజేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తును చక్కదిదు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్‌కుమార్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ ఏ.వెంకటేశ్వర్లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, లెక్చరర్‌లు ఏం.వసంత, పిచ్చిరెడ్డి, శ్రీధర్, ఈశ్వర్, కృష్ణ, మహేష్, వీరన్న, శ్రీనివాస్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బొంగ మరమ్మత్తు పనుల్లో అధికారుల నిర్లక్ష్యం

**నడిగూడెం,జూన్26, ప్రభాతవార్త :**



మండలంలోని రామాపురం, చెరువు సమీపంలో సాగర్ ఎడమ కాలువ కట్టపై బొంగ పడింది. నెల రోజులు అయినా అధికారులు మరమ్మత్తులు జరిపించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. బొంగపై కంపచెట్లు పెట్టారు. శాశ్వత మరమ్మత్తులు మాత్రం జరిపించడం లేదని రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు అన్నారు. కాలువ కట్టపై పడ్డ బొంగ ప్రమాదకరంగా తయారైందని అన్నారు. అధికారులకు పలు సార్లు విన్నవించినప్పటికి స్పందన కొరవడింది. నిత్యం సాగర్ ఎడమ కాలువ కట్టపై రైతులతో పాటు ద్విచక్ర వాహనచోదకులు, ట్రాక్టర్‌లు ప్రయాణిస్తుంటాయి. రాత్రి వేళల్లో బొంగ పడిన ప్రదేశం తెలియక ప్రమాదాలకు గురి కావాల్సిన పరిస్థితి నెలకొంది. బొంగ పూడ్చకపోతే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. వెంటనే అధికారులు స్పందించి బొంగ మరమ్మత్తులు చేపట్టాలని వీరాంజనేయులు కోరారు.

# దండోర రజితోత్సవాలను విజయవంతం చేయాలి

**నడిగూడెం,జూన్26, ప్రభాతవార్త :**
జూలై 7న జరిగే మాదిగ దండోరా రజితోత్సవాలను విజయోత్సవం చేయాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబుమాదిగ, నియోజకవర్గ ఇంచార్జ్ బాణాల అబ్రహం కోరారు. ఈ మేరకు గ్రామాల్లో పోస్టర్‌లను ఆవిష్కరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మాదిగ దండోరా రజితోత్సవాలకు తరలి రావాలని కోరారు. ఏబీసీడీ వర్గీకరణ లక్ష్యంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకుని వెళ్ళి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.

# కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

*నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త:*

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిలు దండెంపల్లి సత్తయ్య, నల్ల వెంకటయ్య, తెలంగాహ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండమల్ల శ్రీనివాస్, నల్లగొండ, చిట్యాల, చండూర్,



దేవరకొండ, అనుముల పట్టణ మున్సిపల్ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు పెరిక కృష్ణ, కత్తుల సైదులు, యేసు, తారమ్మ, కొత్తపల్లి జంగయ్య, ఎస్‌కే జానీ, నరసింహా, వెంకట్ రెడ్డి, నరసమ్మ, శోభ, చంద్రమ్మ, సైదమ్మ, పద్మ, నాగరాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఫలితాలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలి

-ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు

*నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వ పరిధిలో నిర్వహించిన నీట్ పరీక్ష పత్రాల లీకేజ్‌కి కారకులైన వారిని వెంటనే శిక్షించాలని, ఆ ఫలితాలను రద్దు పరుస్తూ మళ్లీ పరీక్షలు నిర్వహించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తీరుపారి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజ్‌కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, అదేవిధంగా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నీట్ అర్హత పరీక్షలను



ఆయా రాష్ట్రాలకి అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్, సహాయ కార్యదర్శి షరీఫ్, ఉపాధ్యక్షులు గడ్డం నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పులికరం ఆంజనేయులు, రాజు, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండమడుగు అంగన్‌వాడీ కేంద్రంలో గ్రోత మేళా

*బీబీనగర్, జూన్ 26 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో గ్రోత మేళా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్ శోభారాణి మాట్లాడుతూ ప్రతి బిడ్డకు మంచి సమతుల్య ఆహారం పప్పులు, పండ్లు, పాలు, గుడ్లు అన్ని రకాల ఆహారం అందించడంతో పాటు ప్రతి నెల అంగన్‌వాడి కేంద్రంలో 1-5 తేదీల్లో బిడ్డ బరువు, ఎత్తులను చూడటం జరుగుతుందన్నారు. ఏ బిడ్డ అయినా ఎత్తుకు తగ్గ బరువు లేకపోతే ఆ బిడ్డకు అంగన్‌వాడిలో డబుల్ రేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లల బరువు ఎత్తు ప్రతి నెల చెక్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అలివేలు, అంగన్‌వాడి టీచర్లు రహీమున్నిసాబేగం, ఉప్పల అమల, ఎం.అనుష, ఆయాలు పద్మ, గోపమ్మ, బాలంతలు, కిషోరా బాలికలు, పిల్లలు తదితరులున్నారు.

# విద్యార్థులకు స్టడీ మెడీరియల్స్ అందజేత

*బీబీనగర్, జూన్ 26 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం ముగ్దుంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలోని విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు యంజాల రాజు, మట్ట ఉపేందర్, క్యాసాని కొండల్‌లు 42 మంది విద్యార్థులకు సమకూర్చిన స్టడీ మెటీయిరల్స్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పాఠశాలల విద్యార్థుల కోసం హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# వెబర్స్ పాఠశాలలో అనాథలకు కిట్ల అందజేత

*చౌటుప్పల్, జూన్ 26 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని జోసెఫ్ వెబర్ పాఠశాలలో రిలయబుల్ ట్రస్ట్ చేయూత హైద్రాబాద్ ఆద్వర్యంలో ఆనాథలైన 200 మంది చిన్నారులకు రూ.3 లోల విలువచేసే స్కూల్ బ్యాగులు, బ్లాంకెట్లు, క్రికెట్ కిట్లను బుధవారం పంపిణీ చేశారు. ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, మండల నోడల్ అధికారి నర్సింగరావు, ఎంపిటిసి శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచు వెలువర్తి యాదగిరిలు ముఖ్య అతిథుల సమక్షంలో ట్రస్టు మేనేజర్ తుపాకుల రవి పంపిణీ చేశారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చౌటుప్పల్, జూన్ 26 ప్రభాతవార్త*



రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన గుంటోజు మధుచారి మృతి చెందాడు. ఆయన మృతి పట్ల చౌటుప్పల్ విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మృతుని కుటుంబాన్ని ఓదార్చి తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.24 వేల ఆర్థిక సహాయాన్ని సంఘం అధ్యక్షులు పంతంగి మదనాచారి, కోశాధికారి పోలోజు సత్యనారాయణచారి, పోలోజు నగేష్, పోలోజు లక్ష్మీనారాయణ, చెన్నోజు నర్సింహాచారి, పోలోజు వెంకటరమణ, కాసోజు యాదగిరి తదితరులు మృతుని భార్యకు అందజేశారు.




# ఘనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ పుట్టినరోజు వేడుకలు

*నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త:*



నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని విద్యానగర్ మున్సిపల్ పార్కులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాలనీవాసులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఆయన కేక్ కటింగ్ చేశారు. అనంతరం పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అన్ని పార్టీలకు చెందిన కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నేతలు ఆయనకు బొకేలు అందజేసి, శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# మాదకద్రవ్యాల నిర్మూలపై అవగాహన ర్యాలీ

ఎస్ఐ ఉప్పు సురేష్




**చండూరు,26జూన్,ప్రభాతవార్త:** నేటి యువత మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని,వాటివల్ల జీవితాలు నాశనమవుతాయని చండూరు ఎస్ఐ ఉప్పు సురేష్ అన్నారు.డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పోలీస్ సిబ్బంది,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి చండూరు పట్టణంలో మాదకద్రవ్యాల నిర్మూల,వాటివల్ల కలిగే నష్టాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి తమ భవిష్యత్తు అగమ్య గోచరం చేసుకుంటున్నారని, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువత వాటికి దూరంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు ఎడ్ల భిక్షం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దివీస్ పరిశ్రమలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు

**చౌటుప్పల్, జూన్ 26 ప్రభాతవార్త** జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా బుధవారం దివీస్ ల్యాబోరేటరీస్‌లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులకు అవగాహన, విద్యుత్ సంబందించిన పరికరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులతో



ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం.ప్రకాష్, డిజిఎం రవి సురేష్, శివరామకృష్ణ తదితరులున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

*కట్టంగూర్, జూన్ 26,ప్రభాతవార్త*



మండలంలోని అయిటిపాములలో బిఆర్ఎస్ మండల నాయకులు బెల్లి సైదులు చిన్నారులను బుధవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జరిగిన పలువురు నాయకులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో జడ్పటిసి తరాల బలరామ్, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, గుండగోని రాములుగౌడ్, నల్లమాద సైదులు, ఎడ్ల పురుషోత్తంరెడ్డ, వడ్డె సైదిరెడ్డి, పెద్ది బాలనర్సింహగౌడ్, బెల్లి సుధాకర్ తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్య నిర్మూలన దినోత్సవ ర్యాలీ

*డిండి, జూన్ 26,ప్రభాతవార్త*



మాదక ద్రవ్యాలరహిత సమాజం కోసం విద్యార్థులు, యువత నడుం బిగించాలని డిండి సబ్ ఇన్‌స్పెక్టర్ రాజు పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలో జాతీయ మాదక ద్రవ్య నిర్మూలన దినోత్సవం సందర్భంగా పోలీస్‌శాఖ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్ఐ రాజు పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా జూన్ 26న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఉపాధ్యాయులు, పోలీస్‌సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

## వర్షాల కోసం శివలింగానికి జలాభిషేకం

*చౌటుప్పల్, జూన్ 26 ప్రభాతవార్త*



సమృద్ధిగా వర్షాలు కురియాలని, పాడి పరిశ్రమ సమృద్ధిగా అభివృద్ధి చెందాలని కోరుతూ లక్కారంలోని శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శివలింగానికి 108 బిందెలతో బుధవారం జలాభిషేకం నిర్వహించారు. కౌన్సిలర్స్ కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డిల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రంలో మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాశం కృష్ణ, ఊదరి వెంకటేశం, గుండెబోయిన ఐలయ్య, రాచకొండ శంకరాచారి, గోపనబోయిన యాదయ్య, దొమ్మాటి మధుసూదన్‌రెడ్డి, కాసర్ల నర్సిరెడ్డి, దేశట్ల యాదయ్య, పాశం శ్రీనివాస్, బద్రి బాలరాజు, ఎర్ర శంకర్, కడుపు ఉపేందర్, గుండెబోయిన కళమ్మ, సుర్కంటి యాదమ్మ, దంటిక మణెమ్మ తదితరులున్నారు.

# కరువును పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*కట్టంగూర్, జూన్ 26 ప్రభాతవార్త*



గ్రామాల్లో వర్షాలులేక తాగేందుకు నీరులేక,వ్యసాయానికి చెరువుల్లో నీరులేక రైతులు,అల్లాడి పోతున్నారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. ఈమేరకు బుధవారం కట్టంగూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిరుమర్తి మాట్లాడుతూ మభ్య మాటాలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేవలం కాలయాపన చేస్తున్నారే తప్ప ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలను, ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందంటే గత కరువు గుర్తుకు వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో మాజీ సిఎం కెసిఆర్ ముందస్తు దృష్టితో చెరువులను నింపి తాగేందుకు, వ్యవసాయానికి నీళ్లను అందించేవారన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో రామన్నపేట నుంచి కేతేపల్లి వరకు ప్రతి చెరువును తాము గతంలో నింపామని, నేడు ఎండిపోయిన చెరువులు దర్శనమిస్తున్నాయన్నారు. రైతు సంక్షేమానికి మాజీ సిఎం కెసిఆర్ ఎంతో ప్రాధాన్యమివ్వగా నేడు అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారన్నారు. తక్షణమే రుణమాఫీని అమలు చేయాలని చిరుమర్తి డిమాండ్ చేశారు. ఆసుపత్రులలో కనీస సౌకర్యాలు కొరవడినాయని, ఇదేమని వైద్యసిబ్బందిని అడిగితే నిర్వాహణ ఖర్చులు రావడంలేదని సమాధానమిస్తున్నారన్నారు. ప్రజలు ఇచ్చిన హామీలను నిలదీస్తారని నేడు గ్రామాల్లో తిరిగే ముఖం అధికారపార్టీ నాయకులకు లేదని చిరుమర్తి విమర్శించారు. ఈవిలేకరుల సమావేశంలో జడ్పీటిసి తరాల బలరామ్, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాష, నాయకులు వడ్డె సైదిరెడ్డి, పెద్ది బాలనర్సింహగౌడ్, ఎడ్ల పురుషోత్తంరెడ్డి, గుండగోని రాములుగౌడ్, నల్లమాద సైదులు, రెడ్డిపల్లి మనోహర్, అయితగోని సైదులు, రాచకొండ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులు ప్రబలకుండా అధికారులు గ్రామాలలో చర్యలు చేపట్టాలి




-ప్రతి గ్రామంలో తాగునీరు,విద్యుత్ సమస్య లేకుండా చూడాలి

-ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి

*పెద్దఅడిశర్లపల్లి,జూన్ 26,ప్రభాతవార్త:*

రానున్నది వర్షకాలంలో గ్రామాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, మండలంలోని ప్రతి గ్రామంలో తాగునీరు అందేలా ముందస్తు కార్యచరణను ఏర్పాటు చేసుకొని ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి గ్రామలలోని ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యలను అడిగి తెలుసుకొని గ్రామాలలో సమస్యలు తలెత్తకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి అన్నారు,మంగళవారం నాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలో సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అద్యక్షతను నిర్వహించారు,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,గ్రామలలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీరు అందేలా చూడాలని,మహత్మగాంధి జాతీయ ఉపాధిహామి పథకంలో వన మహోత్సవం కార్యక్రమంలో విస్రృత_ంగా మొక్కలను నాటి తక్షణమే వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు,గ్రామాలలో విద్యుత్ కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందేవిధంగా చూడాలని అన్నారు,మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధీహామి పథకంలో ఏర్పాటు చేసిన వైకుంఠధామలకు విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేయాలని అన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాజ్యోతి వరి_ంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు, పంచాయతీ కార్యదర్శులు గ్రామంలోని ప్రజలు అందుబాటులో ఉంటు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారించాలని కోరారు,ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ తేరా మణిపాల్‌రెడ్డి,ఎంపీడివో చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం

*డిండి,జూన్ 26 ప్రభాతవార్త*

డిండి మోడల్ స్కూల్‌లో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బల్మూల ప్రేమ్‌కుమార్ విమర్శించారు. ఈమేరకు బుధవారం డిండిలో విలేకరులతో మాట్లాడుతూ మోడల్‌స్కూల్‌లో 125మంది విద్యార్థులు ఉంటే అందులో దాదాపు 100మంది ఫెయిల్ అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎంతో చరిత్రకలిగిన ఈ పాఠశాల గత రెండు,మూడు సంవత్సరాల నుంచి పూర్తిగా వైఫల్యం చెందుతుందన్నారు. దీనిపై ఉన్నతాధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని ఎడల ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు.

## 12 మందిపై కేసు నమోదు

*చింతలపాలెం జూన్ 26 ప్రభాతవార్త*

మండలపరిధిలోని శోభనాద్రిగూడెం, పీక్లానాయక్‌తండా గ్రామాలకు చెందిన 12 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సైదిరెడ్డి బుధవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే పాత శోభనాద్రిగూడెం గ్రామంలోని చెరువు మట్టిని టిప్పర్లతో తరలిస్తుండటంతో ఆర్అండ్ ఆర్ శోభనాద్రిగూడెం గ్రామం వద్ద దేశినేని రామారావు తన వర్గీయులతో కలిసి మట్టి టిప్పర్లను ఆపారు. మట్టి తోలుకుంటున్న లకావత్ సైదులు, అతని వర్గీయులు అక్కడకు చేరుకొని ఎందుకు తన టిప్పర్లను ఆపావని రామారావును అడుగుతున్న క్రమంలో ఇరువర్గాల మద్య వాదోపవాదాలు పెరిగి ఘర్షణకు దారి తీసింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకొని ఇరు వర్గాల మద్య జరుగుతున్న ఘర్షణను ఆపారు. ఘర్షణకు పాల్పడని ఇరు వర్గాలకు చెందిన 12 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*చింతలపాలెం జూన్ 26 ప్రభాతవార్త*



మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని జువారి పరిశ్రమలో మాదక ద్రవ్యాల నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇండ్లలోని పిల్లలు మత్తుకు బానిస కాకుండా జాగ్రత్తలు పాటించి వారినిగమనించాలన్నారు. ఎవరైనా గంజాయి, లేదా మత్తు పదార్ధాల విక్రయాలు, రవాణా, వినియోగంలాంటి చర్యలకు పాల్పడినట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు, మహిళలపై నేరాలు, సైబర్ క్రైమ్ నిర్మూలన కొరకు ప్రజలందరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ యజమానులు, కార్మికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగం నుండి యువతను కాపాడాలి

*నార్కట్‌పల్లి, జూన్ 26 ప్రభాతవార్త*

మాదకద్రవ్యాల వినియోగం పట్ల యువత యొక్క ఆకర్షణ కారణంగా యువతలో ఏర్పడే దుష్పరిణామాలను వివరించి వారికి సరైన అవగాహన కల్పించి ఆ వ్యసనాలకు స్వస్తి పలికేలా చేయాలని మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ.అల్వాల రవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మద్దిలేటి వసువుల, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥కె.ప్రేమ్ సాగర్‌లు విద్యార్థులకు అవగాహన కల్పించారు.బుధవారం వరల్డ్ డ్రగ్ డే గా వ్యవహించే ఇంటర్నేషనల్ డే అగెనెస్ట్ డ్రగ్ అబ్యూజింగ్ అండ్ ఉల్లిసిట్ ట్రాఫికింగ్‌లో భాగంగా మహాత్మాగాంధీ యూనివర్సిటీలో సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ 2,3,4 ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.యువత ఉన్నత విద్యా,




సమాజ శ్రేయస్సు , సామాజిక అభివృద్ధి వంటి అంశాలతో పాటు ఉన్న వనరులను వాడుకుంటూ సమస్యల పరిష్కారానికి తమ పరిశోధనలను సద్వినియోగవరచాలని అన్నారు.కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు పి.శ్రీనివాస్, జి.సుధాకర్, బి.వీరాస్వామి, యునివర్సిటి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## సామాజిక సేవలకు దక్కిన గుర్తింపు

**మండల వాసికి ఐపాక్ గౌరవ డాక్టరేట్**

*నార్కట్‌పల్లి, జూన్ 26 ప్రభాతవార్త*




పుడమి నేషనల్ బ్లడ్ ఫౌండేషన్ సృష్టికర్త డా॥కృష్ణంరాజుతో కలిసి తెలంగాణలోని పలు జిల్లాల్లో రక్తం అవసరమున్న కొన్ని వందల మందికి రక్తదాలతో సమన్వయపరిచి వారి అవసరాలను తీర్చడానికి కృషి చేస్తున్న మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన మెప్పిడి రవి యొక్క సేవలను గుర్తించిన ఐకానిక్ పీస్ అండ్ అవార్డ్ కౌన్సిల్ (ఐపాక్) వారు గౌరవ డాక్టరేట్‌ను ఆయనకు ప్రకటించి వారి సేవలకు గుర్తింపునిచ్చారు.ఆ సంస్థ వారు త్వరలో ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమంలో సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్‌ను అందుకోన్నుట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

*చిట్యాల, జూన్ 26, ప్రభాతవార్త:*




మాదక ద్రవ్య వినియోగంపై జరుగుతున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని తహశీల్దార్ కృష్ణ, ఎంపిడివో జయలక్ష్మి, సిఐ నాగరాజు, ఎస్ఐ సైదాబాబు, ఎంఈఓ నరసింహులు అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే దుష్పరిమాణాల పట్ల ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, సమాజానికి హానీ చేస్తాయో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వాటి నిర్మూలన కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం దుకాణాలకు బహిరంగ వేలం

*చిట్యాల రూరల్, జూన్ 26, ప్రభాతవార్త:*

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము వద్ద 2024 25 సంవత్సరానికి కొబ్బరికాయలు, పూజ సామాగ్రి, లడ్డు, పులిహోర ప్రసాదములు అమ్మకం, కొబ్బరి చిప్పల సేకరించుకొను హక్కుకై ఈనెల 27వ తేది గురువారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు దేవస్థాన కార్యాలయం ఆవరణలో టెండర్, బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదలచిన వారు 01.07.2024 నుండి 30.6.2025 (1సంవత్సరం) కాలపరిమితికి గాను రూ. 2లక్షలు విలువ గల డిడి లేదా నగదును మేనేజర్, శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వెలిమినేడు, చిట్యాల మండలం, నల్లగొండ జిల్లా పేరిట ఏపిజివి బ్యాంక్ వెలిమినేడు బ్రాంచిలో డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు.

## డ్రగ్స్‌రహిత సమాజానికి నడుంబిగించాలి

**కట్టంగూర్ సబ్‌ఇన్‌స్పెక్టర్ నన్నెపంగ శ్రీను**

*కట్టంగూర్, జూన్ 26,ప్రభాతవార్త*



మాదక ద్రవ్యాలరహిత సమాజం కోసం విద్యార్థులు, యువత నడుం బిగించాలని కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ నన్నెపంగ శ్రీను పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలో జాతీయ మాదక ద్రవ్య నిర్మూలన దినోత్సవం సందర్భంగా పోలీస్‌శాఖ, పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్ఐ శ్రీను పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా జూన్ 26న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మాదక ద్రవ్య నిర్మూలన వ్యక్తిగత, సామాజిక శ్రేయస్సుకు ఎంతో కీలకమన్నారు. డ్రగ్స్‌రహిత సమాజం కోసం అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్,ఎంపిడిఓ పెరుమాండ్ల జ్ఞానప్రకాశ్‌రావు, జిహెచ్ఎం అంబటి అంజయ్య, ఉపాధ్యాయులు, గవ్వూర్, చిన్ని శ్రీనివాసులు, ఇతర ఉపాధ్యాయులు, పోలీస్‌సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

## చేనేత కార్మికులను ఆదుకోవాలి

*చౌటుప్పల్, జూన్ 26 ప్రభాతవార్త*



చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న చేనేతల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని కోరుతూ చౌటుప్పల్ చేనేత, అనుబంధ కార్మిక సంఘం నాయకులు బుధవారం రాష్ట్ర చేనేత హస్త కళల ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం అధ్యక్షులు కర్నాటి జనార్ధన్, ఉపాధ్యక్షులు సుంకి రవికుమార్, రాపోలు సత్యనారాయన, గంజి శ్రీనివాసులు మాట్లాడుతూ త్రిఫ్ట్ పథకం ఆర్‌పి-2 పథకం కింద డబ్బులు గత సెప్టెంబర్ 23 నుంచి 8 నెలల డబ్బులు బ్యాంకుల్లో జమ కాలేదన్నారు. చేనేత మిత్ర, చేనేత బీమా పథకాలు యధా విధిగా కొనసాగించి నేతన్నకు 365 రోజులు పని క్పించాని కోరారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత-కేసు నమోదు

*డిండి, జూన్ 26,ప్రభాతవార్త*



ఎలాంటి అనుమతిలేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ రాజు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం పదిగంటల సమయంలో తవక్లాపూర్‌లో ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్ యాదవ్

*కేతేపల్లి, జూన్ 26, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం భీమవరం గ్రామంలో బుధవారం రోజున మాజీ బిఆర్ఎస్ వార్డు నెంబర్ కొడిదల లింగయ్య తల్లి కొడిదల ఇద్దమ్మ అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న కేతేపల్లి మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్ యాదవ్ వారి భౌతికగాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో చిముట వెంకన్న, కటకం మనోహరాచారి, పోలగాని ముత్తిలింగం, శ్రవణ్ కుమార్, శ్రీరాములు, సైదులు, బాలరాజు, కొమ్ముల శ్రీను, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు భూ హక్కులను కల్పించాలి

**పిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి**

*చిట్యాల రూరల్, జూన్ 26, ప్రభాతవార్త:*



ఏళ్ళ తరబడి ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటున్న పేదలకు భూ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని పిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బోయగుబ్బలో ప్రభుత్వ భూముల్లో సాగు చేస్తున్న పేదలకు పట్టాలను ఇవ్వాలని కోరారు. ధరణిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గురిజ పరమేష్ గౌడ్, గురిజ లింగస్వామి గౌడ్, గందమల్ల రాములు, గందమల్ల కిషన్, బాజ ప్రమీల, రెడ్డిమల్ల నర్సింహ్మ, లక్క కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకే ఫ్లైఓవర్ల ఏర్పాటు

## మంజూరు చేసిన మంత్రి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 26 ప్రభాతవార్త

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ప్రముఖ వ్యాపార, వాణిజ్య కేంద్రంగా ఆంధ్ర రాష్ట్ర సరిహద్దున గల మిర్యాలగూడ పట్టణం నిత్యం జనసామర్థ్యం కలిగి ఉంటున్నందున అందుకు అవసరమైన రహదారులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.వీటిని దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ప్రత్యేక కార్యాచరణతో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, అక్కడ ఫ్లైఓవర్ల నిర్మాణం చేపట్టాలని సంకల్పంతో సంబంధిత ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి సమస్యలను తెలియజేశారు.దీనిపై సానుకూలంగా స్పందించి మంత్రి మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి క్యాంపు వద్ద రోడ్డు దాటేందుకు అవసరమైన అండర్‌పాస్‌నిర్మాణంతో పాటు పట్టణంలోకి ప్రవేశించే ఏడుకోట్ల తండా వై జంక్షన్ వద్ద, నందిపాడ్ బైపాస్, చింతపల్లి బైపాస్, ఈదులగూడెం బైపాస్‌ల వద్ద ఫ్లైఓవర్ల నిర్మాణం చేపట్టేందుకు బుధవారం సంబంధిత ఆర్అండ్‌బి, జాతీయ రహదారులు అధికారులు, రెవిన్యూ, పోలీస్, మున్సిపల్‌అధికారులతో ఫ్లైఓవర్లు నిర్మించే ప్రదేశాలను పరిశీలించినట్లు తెలిపారు. అదే విధంగా హైవే పరిధిలో అవసరమున్న ప్రతి చోట సర్వీస్ రోడ్డు, డ్రైనేజీనిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, ఆర్అండ్‌బి ఈఎన్‌సి మధుసూదన్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, తహశీల్దార్ హరిబాబు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# డ్రగ్స్‌నిర్మూలనపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి : సీఐ జనార్ధన్‌గౌడ్






హాలియా, ప్రభాతవార్త, జూన్ 26:

డ్రగ్స్ నిర్మూలనపై సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని హాలియా సీఐ జనార్ధన్‌గౌడ్, హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం హాలియాలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీని ప్లకార్డ్స్ ప్రదర్శనతో భారీగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ వాడకంతో కుటుంబాలు శిథిలమైపోతున్నాయని వారిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్.ఐ. సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, జెడ్‌పీటీసీ ఇరిగి పెద్దులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళఅంజనేయులు, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, అన్నెపాక శ్రీనివాస్, వల్లా మట్టారెడ్డి, నకిరేకంటి సైదులు, కుకుడాల అంజనేయులు, ఉపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, కొడుమూరు వెంకట్‌రాంరెడ్డి, షర్ఫుద్దీన్, అంజనేయులు, యడవల్లి రాంబాబు, కోట నాగిరెడ్డి, మజారుద్దీన్, సైదులు, యువకులు, విద్యార్థులు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే



చిలుకూరు, జూన్ 26 ప్రభాతవార్త :

మండల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోదాడ ఎమ్మెల్యే నలమద ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. మండలంలోని అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ముందుగా ఆయా శాఖల అధికారులు తమ తమ నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. ఇందిరా క్రాంతి పథకము, ఉపాధిహామి పథకముల నివేదికలు సక్రమంగా లేవని వాటిని సరిచేసుకోవాలని ఆశాఖల అధికారులకు సూచించారు. అనంతరం 42 లక్షలతో నిర్మించిన బాపూజీ శాఖ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, వైస్ ఎంపిపి జనపనేని జానకి కృష్ణారావు, ఆర్డీవోసూర్యనారాయణ, తహశీల్దార్ ధృవకుమార్, కొఆప్షన్ జానీమియా, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఏరులైపారుతున్న మద్యం

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్‌షాపులు

## చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

## అక్రమ వ్యాపారాలను నియంత్రించాలని ప్రజల వేడుకోలు

శాలిగౌరారం,జూన్26, ప్రభాతవార్త :

గ్రామాల్లో యథేచ్ఛగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారు. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసినప్పటికి పట్టించుకున్న దాఖలాలు లేవు. గ్రామాలలోని మద్యం షాపుల నిర్వహకుల వద్ద నుంచి నెలవారీ మామూళ్ళు అధికారులు తీసుకుంటున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నకిరేకల్ సర్కిల్ పరిధిలోని పలు గ్రామాలలో బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారు. గ్రామాలలో మంచినీళ్ళకైనా కరువు ఉందేమో కానీ మద్యానికి మాత్రం కొదవ లేకుండా ఉంది. సర్కిల్ పరిధిలోని ప్రతి గ్రామంలో సుమారు 5 నుంచి 10 బెల్ట్‌షాపులు ప్రత్యక్షమవుతున్నాయి. గ్రామాల్లో అడుగడుగునా బెల్ట్‌షాపులు నెలకొనడంతో మందుబాబులు మద్యానికి బానిసలవుతున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటలకే మద్యం దుకాణాలు తలుపులు తడుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో వేళా పాల లేకుండా అర్ధరాత్రుళ్ళు సైతం ఆవారాగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మందుకు బానిసలుగా మారిన వారు ఆయా గ్రామాలలోని పలు కుటుంబాలకు నిద్ర భంగం చేస్తూ విచ్చలవిడిగా మద్యం సేవించి బాహాటంగా గ్రామాల్లో సంచరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతో పల్లెల్లో భయాందోళన కలిగించే వాతావరణానికి తెర లేపుతున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా షాపుల నిర్వహకులు బాటిల్‌కు ఎమ్మార్పీ రేటు కంటే రూ.20 నుంచి 50 వరకు అదనంగా తీసుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దాంతో అక్రమంగా మద్యం దుకాణాలు నడపడంతో నిర్వహకులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత శాఖ అధికారులు వెల్లడించిన ఎలాంటి ఫలితం కనిపించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మద్యం మహమ్మారితో పల్లెల్లో నిరంతరం జరుగుతున్న ఘర్షణలతో ఇళ్లల్లో మహిళలు పడుతున్న ఇబ్బందులు ఇంత అంత కాదని వాపోతున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకుని బెల్ట్‌షాపులను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.



# గ్రామస్థాయిలో మహిళా స్వయం సహాయక సంఘాలు

## ప్రభుత్వ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూన్ 26:

బుధవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి నల్గొండ జిల్లా కేంద్ర సమీపంలో ఉన్న జిల్లా సమాఖ్య భవనంలో పేదరిక నిర్మూలన కార్యక్రమాలపై మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు పెద్దపీట వేస్తున్నదని, ఇందులో భాగంగానే మహిళా సంఘాలకు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతను అప్పగించిందని, అంతేకాక క్యాంటీన్‌ల నిర్వహణ, ఇతర వ్యాపారాల వంటి వాటిని సైతం అప్పగించడం జరుగుతుందని, అందువల్ల మహిళా సంఘాల సభ్యులు వీటిలో ఇంకా ప్రావీణ్యం సంపాదించి ఆర్థికంగా పైకి రావాలని కోరారు. ఆర్థిక కార్యక్రమాలతో పాటు, మహిళలు గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని, గ్రామ స్థాయిలో విద్య, వైద్యంపై మహిళా సంఘాలు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, గ్రామ మండల స్థాయిలో నిర్వహించే అన్ని సమావేశాలలో విద్యా, వైద్యం పై చర్చ జరిపేలా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, డిఆర్‌డివో నాగిరెడ్డి, జిల్లా సమాఖ్య ప్రతినిధులు, మహిళలు హాజరయ్యారు.



# స్వచ్ఛమైన పెట్రోల్, డీజిల్ సరఫరా

## జిల్లా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా

ప్రభాతవార్త సూర్యాపేట:

సూర్యాపేట రూరల్ మండలంలోని ఇమాంపేట వద్ద జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో



నిర్మించిన పెట్రోల్ బంకును జైల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్ర, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌తో కలిసి సౌమ్య మిశ్రా బంకు ప్రారంభించారు. ఈ సందర్భంగా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ.. జైళ్ళ శాఖ ద్వారా పెట్రోల్ బంకులు మొదటగా ఉమ్మడి రాష్ట్రంలో కడప జిల్లాలో మొదటి బంకు ప్రారంభమై ఇప్పటికీ 30 పెట్రోల్ బంకులను ప్రారంభించి నడుపుతున్నట్లు మిశ్ర పేర్కొన్నారు. సూర్యాపేట రూరల్ మండలంలోని ఇమాంపేటలో ప్రారంభించిన బంకకు జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో ఖైదీల ద్వారా ఈ బంకులను నిర్వహిస్తూ, ఖైదీలకు ఉపాధి కల్పిస్తూ, ఖైదీలలో పరివర్తన తీసుకువస్తూ, వారికి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆసరాగా నిలుస్తున్నామని మిశ్రా తెలిపారు. అనంతరం జైల్లో ఖైదీలు తయారు చేసిన వివిధ వస్తువులను జైల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా జిల్లా కలెక్టర్ ఎస్పీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జైలు శాఖ ఐజి ఎన్.మురళిబాబు, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పి రాములు, ఇంజన్ ఆయిల్ డివిజిల్ రిటైల్ సేల్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్.శ్రీకాంత్, జిల్లా సబ్ జైలు అధికారి ఆర్.శోభన్‌బాబు, సూర్యాపేట సబ్ జైల్ సూపరింటెంట్ సుధాకర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి జూన్ 26 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచా ర్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆ రహదారంతా అస్తవ్యస్తం...గమ్యం చేరాలంటే తప్పని ఇక్కట్లు..!

### గత కొన్ని సంవత్సరాలనుండి ఇదే పరిస్థితి..?

### ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తున్న వాహనదారులు

### ఈ రోడ్డు బిటి రోడ్డుగా మారేది ఎప్పుడో.....?

**పెన్‌పహాడ్, 26జూన్, ప్రభాతవార్త:**

మండలంలోని కొన్ని గ్రామాలనుండి ఇతర గ్రామాలకు వెళ్లే లింక్ రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితినెలకొన్నది. అదేకోవకు చెందిన రహదారి మండలంలోని ధర్మాపురం గ్రామం నుండి తిరుమలగిరి వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర మట్టి రోడ్డు చిన్న వర్షం పడినప్పుడు మోకాల్లోతు గుంతలు ఏర్పడి వాహనచోదకులకు ,ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. గమ్యం చేరాలంటే తీవ్ర ఇక్కట్ల పాలవతున్నారు. ఈ రహదారి గత కొన్ని సంవత్సరాలగా ఇదే దుస్థితిలో ఉన్నప్పటికీ ఎన్నో లింకురోడ్లను బిటి రోడ్లుగా మార్చిన గత ప్రభుత్వం ఈ రోడ్డును పట్టించుకోకపోవడంతో ఈ రహదా3రి అస్తవ్యస్తంగా మారింది. ఇదే రహదారిగుండా గ్రామంతోపాటు మండలంలోని వివిద గ్రామాల ప్రజలు ధర్మపురం గ్రామం మీదుగా తిరుమలగిరి సమీపంలో ఉన్న హైవే రహదారికి అనుసంధానమై ఉండటంతో ఇటు సూర్యాపేట వైపు అటు కోదాడ వైపు వెళ్లడానికి ప్రయాణించే ప్రయాణికులు, వాహనదారులు ఏమాత్రం వర్షం పడినా వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. అదేవిదంగా గ్రామంలోని రైతులు వారి పొలాలకు వెళ్లడానికి ఇదే రహదారి ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ రహదారిని బీటి రోడ్డుగా మార్చాలని అనేకమార్లు గ్రామానికి చెందిన ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రయాణికులు ప్రభుత్వాలకు ,అధికారులకు, నాయకులకు విన్నవించినప్పటికీ పట్టించుకోకపోవడం శోచనీయం. ఈ మట్టిరోడ్డు బిటి రోడ్డుగా మారేది ఎప్పుడో అని ప్రయాణికులు, వాహనదారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నూతనంగా అధికారంలోకి వచ్చిన అధికార పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు మండలంలోని లింకురోడ్లపై దృష్టి సారించాలని, అదేవిదంగా ఈ రహదారిని కూడా బిటిరోడ్డుగా మార్చేందుకు కృషి చేయాలని గ్రామ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



## డ్రగ్స్ గంజాయి రహిత నియోజకవర్గంగా మిర్యాలగూడ: ఎమ్మెల్యే బిఎల్అర్




**మిర్యాలగూడ, జూన్ 26 ప్రభాతవార్త**

మిర్యాలగూడ నియోజకవర్గాన్ని డ్రగ్స్, గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అధ్వర్యంలో బుధవారం పట్టణంలో చేపట్టిన డ్రగ్స్ నిర్మూలన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల యువత మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని, వాటి దుష్ప్రభావాలపై విద్యార్ధి దశ నుంచే అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలన్నారు. డిఎస్‌పి రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు పోలీస్‌శాఖ తరుపు సీక్రెట్‌సెర్చింగ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను గమనించాలని, అనుమానితుల సమాచారం పోలీసులకు తెలియపర్చాలని కోరారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు సుధాకర్, నాగార్జున, వీరబాబు, ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, ఎస్‌ఐలు కృష్ణయ్య, శ్రీనునాయక్, రాంబాబు, ట్రాఫిక్ ఎస్‌ఐ బండి మోహన్‌బాబుయాదవ్, ఎక్సైజ్ ఎస్‌ఐ రాఘవ, ఎంఇఓ బాలాజీనాయక్, ఎంపిటిలఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, వివిధ సంఘాల నాయకులు చిలకల మురళీయాదవ్, ఎండి షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోవద్దు

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త :**

యువత తమ స్వేచ్చను దుర్వినియోగం చేసుకోవద్దని, ఎలాంటి చెడు అలవాట్లకు లోను కావద్దని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని భువనగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖ, మెడికల్, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. యువత తమ స్వేచ్చను దుర్వినియోగం చేసుకోవద్దని, చెడు అలవాట్లకు లోను కాకుండా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకర ఆలోచనలతో ముందుకు సాగాలని, మంచి దారిలో నడిచి జీవితంలో విజయం సాధించాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారిని గమనిస్తుండాలని సూచించారు. అభివృద్ధిలో యువత భాగస్వామ్యం ముఖ్యమని అన్నారు.

**జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ..**

మాదకద్రవ్యాలు శరీర వ్యవస్థను నాశనం చేస్తాయని, మన మంచి కోరే అమ్మా నాన్నల మాట వినాలని, మంచి స్నేహితులతో ఉండాలని, నెగటివ్ విషయాలకు పోవద్దని, స్వయం కట్టడి ఉండాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా యంత్రాంగానికి తోడ్పడాలని, డ్రగ్స్‌పై ఎవ్వరైనా సరే టోల్ ఫ్రీ నెంబర్ 14416 సమాచారం ఇవ్వాలని, ప్రారంభ దశలోనే నిర్మూలిస్తామని, డ్రగ్స్ వలన ఆరోగ్యపరంగా, ఆర్థిక, సామాజిక పరంగా దుష్పరిణామాలు ఉంటాయని, మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం పెంపొందేలా కల్చరల్ యాక్టివిటీస్‌పై దృష్టి పెట్టాలని, స్వతహాగా నైపుణ్యం పెంచుకోవాలని, ఆర్ట్ ఫామ్స్ పై సమయం వెచ్చించాలని, పాజిటివ్ ఆలోచనలతో చదువుపై శ్రద్ధ పెట్టాలని, అమ్మానాన్నల ఆశల సాధనకు కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ ఇండియా అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించబోతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీపీ నరాల నిర్మల, జడ్పీటీసీలు బీరు మల్లయ్య, అనూరాధ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ జయశ్రీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ పాపారావు, జిల్లా డిప్యూటీ వైద్య అధికారి డాక్టర్ శిల్పి, సైకియాటిస్ట్ డాక్టర్ ప్రీతి స్వరూప్ తదితరులు మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, వాటి నిర్మూలన, అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కౌన్సిలింగ్, చట్టపరమైన చర్యలు, శిక్షలు వివరించారు. ఈ సందర్భంగా డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పనిచేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. మాదక ద్రవ్యాల హానికర ప్రభావాల పట్ల జాగ్రత్తలు, అవగాహన కలిగించే పోస్టర్లను ఆవిష్కరించారు.







## వెంకటేశ్వరస్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 26 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న గోదా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం జరిపించారు. అనంతరం సామూహిక శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, మూర్తికుంభారాదన, నిత్యహోమం, పూర్ణాహుతి, బలిప్రదానం నిర్వహించడంతోపాటు స్వామివారిని గరుడ వాహనసేవ ద్వారా హుజూర్‌నగర్ పట్టణపుర వీధుల్లో నిర్వహించి భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు పులిచింతల నారాయణరెడ్డి, ప్రదాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటనారాయణగౌడ్, కోశాధికారి తాటికొండ రంగారెడ్డి, గౌరవ అద్యక్షులు దేవరం రవీందర్‌రెడ్డి, ముస్కుల నర్సిరెడ్డి, చిల్లంచర్ల ఆనంద్, ఆదినారాయణ, శంకర్‌రెడ్డి, కుసుమ రామకృష్ణారెడ్డి, బూరుగు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, సోమిరెడ్డి, జయప్రదరెడ్డి, చిట్టిప్రోలు నాగేశ్వరరావు, నూకల మల్లికార్జున్, పొలిశెట్టి నర్సింహారావు, శంకర్‌రావు, మహిళ భక్తులు, పట్టణ ప్రముఖులు భారీగా పూజా కార్యక్రమంలో పాల్గొనా న్నరు.





# పాత నేరేడుచర్లలో ఈద్గాకు స్థలం కేటాయించవద్దని తహసిల్దార్‌కు వినతి

## సర్వేను అడ్డుకున్న పాత నేరేడుచర్ల కమలానగర్ ప్రజలు

*నేరేడుచర్ల జూన్ 26 ప్రభాతవార్త*





నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని పాత నేరేడుచర్ల కమలానగర్‌ల మధ్యలో సర్వే.నెం.633లో గల ప్రభుత్వ భూమిలో ముస్లింల ఈద్గాకు స్థలం కేటాయించవద్దని బుధవారం చేపట్టిన సర్వేను అడ్డుకొని అనంతరం తహసిల్దార్ సురగి సైదులుకు పాత నేరేడుచర్ల కమలానగర్ ప్రజలు వినతిపత్రాన్ని అందజేశారు. గత సంవత్సరం ఈ భూమిని ఈదా ్గకు కేటాయించామని చెప్పి స్థలాన్ని తీసుకోవడానికి ప్రయత్నించగా రెండు గ్రామాల ప్రజలు అడ్డుకున్నామని స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఈద్గా కొరకు ప్రభుత్వ భూమి మంజూరు చేసి పట్టా ఇవ్వడం జరిగిందని, ముస్లింల పండుగలను ఆ స్థలంలోనే నిర్వహించుకుంటున్న విషయంఅందరికీ తెలిసిందేనని, 633 సర్వే.నెం. ప్రభుత్వ భూమిని ఈద్గా ్కు కేటాయించవద్దని నిరుపేద కుటుంబాల నివాస స్థలాలకు, ప్రభుత్వ పాఠశాలలకు, కారా ్యలయాలకు కేటాయించాలని, ఈ స్థలంలో గత 50 సంవత్సరాలుగా బతుకమ్మ పండుగ నిర్వహించుకుంటున్నట్లు పాత నేరేడుచర్లలో ముస్లింలు లేరని అధికంగా ముస్లింలు నివసించే నేరేడుచర్లలోనే ఈద్గాకు స్థలం కేటాయించాలని తహసిల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యడవెల్లి నర్సి రెడ్డి, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, తాళ్ల నరేందర్‌రెడ్డి, పూర్ణచంద్రరావు, వెంకట రామిరెడ్డి, అమృతారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రతాపరెడ్డి, అనిత, లీలమ్మ, విజయ, సుజాత, కోటమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలి

*మేళ్లచెరువు జూన్ 26 ప్రభాతవార్త*

స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో కార్యదర్శి ్ర కనిశెట్టి నాగేంద్రబాబు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత పట్ల సిబ్బంది శ్రద్ధ చూపాలని, దోమలను నివారించి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పుర వీధుల్లో, గుంతల్లో, మురికి కాలువల్లో మురికి నీరు నిల ్వ లేకుండా ప్రతి నిత్యం శుభ్రపరచాలని, పరిశు భ్రత పట్ల గ్రామ ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. పుర వీధుల్లో, ప్రతి మురికి కాలువ, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే దోమల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. వర్షాకాలం మొదలైనందున డయేరియా రాకుండా కాచి చల్లార్చిన నీటిని తాగేలా అవగాహ న కల్పించాలని అన్నారు. మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రపరచాలనా ్నరు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, పైలేరియా అనేక ప్రమాదకరమైన వ్యాధులు సం క్రమిస్తాయని, దోమల వల్ల వచ్చే పైలేరియా, బోదకాలు అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని, జ్వరాలతో ప్లేట్‌లెట్‌లు తగ్గి అనేక ఇబ్బందులకు గురవుతారని, ఈ సమస్యలన్నీ రాకుండా ఉండేందుకు దోమలను నివారించడం ఒక్కటే మార్గంగా చూడాలని అన్నారు. ప్రతి ఒక్కరు గ్రామ పరిశు భ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిబ్బంది, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని మూడు ట్రాక్టర్లు సీజ్

### ఎస్ఐ నరేష్‌కుమార్

*మిర్యాలగూడ, జూన్ 26 ప్రభాతవార్త*



నెంబర్‌ప్లేట్‌లు ఏర్పాటు చేయకుండా తిరుగుతున్న మూడు ట్రాక్టర్లను బుధవారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు సీజ్‌చేశారు. రూరల్ సిఐ వీరబాబు అధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామ చౌరస్తాలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించగా తడకమళ్ల, తక్కెళ్లపాడ్ గ్రామాలకు చెందిన మూడు నెంబర్ ప్లేట్‌లేని ట్రాక్టర్లను గుర్తించి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు. అనంతరం ఎస్ఐ ట్రాక్టర్ డ్రైవర్లు, యాజమానులు, గ్రామస్తులకు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే పడే శిక్షల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ ఉమాపతి, సిబ్బంది జానీ, గోపి తదితరులు పాల్గొన్నారు.

## వెంచర్‌కు చెరువు మట్టి తరలింపు

### టిప్పర్లు, దోజర్లను సీజ్‌చేసిన అధికారులు

*మిర్యాలగూడ, జూన్ 26 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా చేపట్టిన వెంచర్‌కు ఇదే గ్రామ పరిధిలోని చెరువు నుంచి భారీగా అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు బుధవారం జిల్లా అధికారులకు ఫిర్యాదు వెళ్లగా వారి ఆదేశాలతో మండల రెవిన్యూ అధికారులు వెంకటాద్రిపాలెం చేరుకొని గుడిపాటి శ్రీనివాస్ అనే వ్యక్తికి చెందిన వెంచర్‌లో చెరువు మట్టిని చదును చేస్తున్న దోజర్లతో పాటు మట్టిని రవాణా చేస్తున్న టిప్పర్లను సీజ్‌చేశారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ హరిబాబు, ఆర్ఐలు సత్యనారాయణ, రామకృష్ణలు మాట్లాడారు. మొత్తం 3 టిప్పర్లు, 2 దోజర్లను సీజ్‌చేసినట్లు తెలిపారు. కాగా ఇక్కడ చెరువు నుంచి ఇప్పటికే 200 టిప్పర్ల మట్టి వెంచర్‌కు తరలినట్లు స్థానికులు తెలిపారు. మట్టిని అక్రమంగా తరలించిన వారిపై కేసులు నమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు.



మిర్యాలగూడ వార్త

## మాదకద్రవ్యాల నియంత్రణకు అందరూ సహకరించాలి

*త్రిపురారం, 26జూన్, ప్రభాతవార్త:*




సమాజానికి పెనుభూతంలా మారి యువత బతుకులు ఛిద్రం చేస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణకు అందరూ సహకరించాలని ఎస్ఐ కె.వీరశేఖర్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిద రాజకీయ పార్టీల నాయకులతో పాటు ప్రజా సంఘాల భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రం నుండి ప్రధాన రహదారి కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం, విక్రయంలపై ప్రజా భాగస్వామ్యంతో నియంత్రణకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీహెచ్ఎస్ పెద్దదేవులపల్లి ప్రధానోపాధ్యాయులు రామావత్ రవినాయక్, సైదానాయక్, పలువురు నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### బిజెవైఎం రాష్ట్ర అధికారప్రతినిధి అభి

*మిర్యాలగూడ, జూన్ 26 ప్రభాతవార్త*



వివిధ దుకాణ సముదాయాల్లో పని చేస్తున్న గుమస్తాలు, కార్మికులు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న లేబర్ ఇ న్సూ రెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలనిబిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పథకం కింద తెల్లరేషన్‌కార్డు కలిగిన వారు ఏడాదికి కేవలం 22ల చొప్పున 5 సంవత్సరాలకు కలిపి ఒక్కసారి కేవలం రూ.110లు మాత్రమే చెల్లించాలన్నారు. 18 నుండి 55 సంవత్సరాల లోపు మహిళలు, పురుషులంతా దరఖాస్తుకు అర్హులని, తెల్ల రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, జిరాక్స్‌లను బ్యాంక్ చలాన జత చేసి మిర్యాలగూడ లేబర్ కార్యాలయంలోఅందజేయాలని కోరారు. పాలసీదారు సహజ మరణం పొందితే రూ.1లక్ష 30వేల నగదు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6లక్షల భీమా నామినికి అందుతాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలి

## ఖమ్మంపాటి శంకర్


*మిర్యాలగూడ, జూన్ 26 ప్రభాతవార్త*

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి ఖమ్మంపాటిశంకర్ హెచ్చరించారు. బుధవారం స్థానిక ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అయన మాట్లాడుతూగత ప్రభుత్వం 7600 కోట్ల స్కాలర్‌షిప్ ఫీజు రీయంబర్స్‌మెంట్ పెండింగ్‌లో పెట్టిందని, దీంతో పేద విద్యార్థులైన ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యకు దూరమవుతారన్నారు. ఇప్పటికైనా నూతన రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల చొరవ తీసుకొని వెంటనే బకాయిలో ఉన్నపెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కుర్రా సైదానాయక్, జగన్, మండల కార్యదర్శి వీరన్న, సుమాన్, సంపత్, తరుణ్, సిసాయి, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కీతవారిగూడెంలో అయ్యప్ప వార్షికోత్సవం

గరిడేపల్లి, జూన్ 26 (ప్రభాతవార్త





మండలంలోని కీతవారిగూడెంలో శ్రీహరి హరపుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి త్రయోదశ వార్షికోత్సవ మహోత్సవం అత్యంత వైభవంగా బుధవారం నిర్వహించారు. వేకువఝామునుంచే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యా హవాచనం, దీక్షాధారణ, రక్షాబంధనం, పంచగవ్యప్రాసనం, స్వామి వారికి మహా న్యాస పూర్వకంగా రుద్రాభిషేకం, శ్రీలక్ష్మి గణపతి, రుద్రనవగ్రహ, వాస్తు హోమములు, మహాపూర్ణాహుతి, విశేష పుష్పాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ అధ్యక్షులు అమరగాని బక్కయ్య, నారాయణమ్మ దంపతుల చేతుల మీదుగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు రాయప్రోలు భద్రయ్యశర్మ, శ్రీరామయ్యశర్మ, ఉపేందర్‌శర్మ, పవన్‌కుమార్ శర్మ, ప్రణయ్ శర్మ, అనిల్‌కుమార్ శర్మ నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, మహిళలతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు దూరంగా అభివృద్ధికి దగ్గరగా

### రాజకీయాలకు దూరంగా అభివృద్ధికి దగ్గరగా వెలిదండ గ్రామాభివృద్ధికి దాతల చేయూత దాతలను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు

గరిడేపల్లి జూన్ 26 ప్రభాతవార్త

రాజకీయ చైతన్యవంతమైన గ్రామాల్లో గరిడేపల్లి మండలంలోని వెలిదండ గ్రామం ఒకటి. ఒకప్పుడు రాజకీయ కక్షలతో, పరస్పర దాడులతో.రాజకీయ హత్యలతో ఒకటేమిటి అక్కడ ఉన్న గ్రామస్తులకు ఉదయం నుంచి రాత్రి అయ్యేసరికి గ్రామంలో ఏసంఘటన జరుగుతుందోనన్న భయభ్రాంతులతో జీవనం సాగించిన గ్రామం ఇది. కాని మారుతున్న పరిస్థితులు పెరుగుతున్న విజ్ఞానం, మారిన తరం విద్యాధికులు కావటం, ఆధునిక భావాలకు ఆజ్యం పోయటంతో కక్షలు,కార్పణ్యాలు, దాడులు అన్నింటిని పక్కకు పెట్టి గ్రామస్తులు, నాయకులు కాస్త ఆలోచించి రాజకీయాలకు దూరంగా..అభివృద్ధికి దగ్గరగా వచ్చారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలని, మిగిలిన సమయంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికే పెద్దపీట వేసేందుకు నడుం బిగించారు. వీరి ఆలోచనలకు తోడు కొంతమంది దాతలు ముందుకొచ్చి ప్రభుత్వ కారాలయాకు, గ్రామాభివృద్ధికి ఉచితంగా స్థలాలు ఇవ్వడంతో నేడు ఆ రాజకీయాల వెలిదండ...అభివృద్ధి వెలిదండగా అడుగులు ముందుకు పడుతుండటం విశేషం....అభివృద్ధి పథకాలకు స్థలాలు ఇచ్చి దాతలు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ ఆదర్శం మరొకరిని ఆలోచించే విధంగా చేయటంతో మరికొంత మంది దాతలు ముందుకురావడం పట్ల గ్రామస్తులు, గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వెలిదండ గ్రామానికి ఇటీవల పల్లె దవఖాన, పశువైద్యశాలలకు నూతన భవనాలు నిధులు మంజూరయ్యాయి. వీటికోసం స్థలాలు అవసరం కావటంతో గ్రామానికి చెందిన కంభంపాటి గాంధీ,కోటి రత్నమ్మ, కంభంపాటి వెంకటరమణ,స్వప్న, కంభంపాటి శ్రీనివాస్,లక్ష్మి దంపతులు పల్లె దవఖానకు, కొల్లు విద్యాసాగర్, పద్మావతి, సున్నా సత్యనారాయణ, లక్ష్మికాంతమ్మ దంపతులు పశువైద్యశాల నిర్మాణానికి ఉచితంగా స్థలాలను అందచేశారు. దాతలందరిని ఎంపిడివో వనజతో పాటు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మేకల నాగేశ్వరరావు, సాంబయ్య, నర్సింహారావు, రామయ్య, మాజి సర్పంచు పద్మ కోటయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు సీతారాములు, మాజి సర్పంచు అంజయ్య, ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, సోమయ్య, శ్రీను, కనకారావు, రాజు, వెంకన్న, నాగరాజు, మోహన్‌రంగా, ఎల్లయ్య, కిరణ్, శ్రీను, పెద్ద వెంకటి, అంజయ్య, లింగయ్య, కార్తీక్, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ

పెన్‌పహాడ్,26జూన్,(ప్రభాతవార్త):



సమాజంలో నేటి యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎంపిడివో జె.వెంకటేశ్వర్ రావు,ఎంఈవో నకిరేకంటి రవి, ఎస్ఐ పెరిక రవీందర్‌లు అన్నారు.బధవారం అంతర్జాతీయ డ్రగ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటరీస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యార్థుచే ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.మాదక ద్రవ్యాలు మానవ శరీరానికి హాని కలిగించే పదార్థాలని వాటిని విడనాడి నేటి యువత రేపటి భవితకు పురాదులు వేయాలని కోరారు. డ్రగ్స్,ధూమపానం,మద్యపానం వ్యసనాలకన్నా తీవ్ర ప్రభావం చూపిస్తాయని ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 5.6 శాతం 185 మిలియన్ల జనాభా మాధ్యకద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అంచనాలు ఉన్నాయన్నాయని తెలిపారు.వీటికి అలవాటు పడిన యువకులు,విద్యార్థులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారని ,వీటికి బానిసలై వాటిని సంపాదించడానికి ఎంతటి అకృత్యాలు,నేరాలు చేయడానికి వెనుకాడరని తెలిపారు. అందుకే డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి,ఎపిఎం అజయ్ నాయక్,మండల పారాలీగర్ వాలెంటర్ ఒగ్గు సోమన్న, మీసాల నాగయ్య,సిఆర్‌పిఎఫ్ మండల కమిటీ సభ్యులు కందిమల్ల మధుసూదన్‌రెడ్డి,దాసరి మట్టయ్య,ఆరోగ్య,పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# రైతు భరోస నిధులు వెంటనే విడుదల చేయాలి

గరిడేపల్లి, జూన్ 26 ప్రభాతవార్త



వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని ప్రభుత్వం వెంటనే రైతు భరోస నిధులను రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు సీజన్ ప్రారంభం కావటంతో రైతులు వ్యవసాయ పను లలో బిజీ అయ్యారని రైతులకు పెట్టుబడికి ప్రభుత్వం ఇస్తానన్న నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. రైతు భరోస ఎవరికి ఇవ్వాలని, ఏవిధంగా ఇవ్వాలని అభిప్రాయ సేకరణ పేరుతో కాలయాపన చేయటం సరైందికాదన్నారు. రైతులకు అవసరమైన ప్రస్తుత సమయంలో నిధులు విడుదల చేయకుండ జాప్యం చేయటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో రైతాంగానికి ఇచ్చిన హామికి అనుగుణంగా ఎకరాకు 7500 రూపాయలను వెంటనే రైతులకు అందచేసి ఆదుకోవాలని ఆయన కోరారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### -కలెక్టరేట్ ముందు ధర్నా

ప్రభాతవార్త సూర్యాపేట:



దీర్ఘకాలింగా పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే మంజూరు చేయకపోతే సమ్మెకు దిగుతామని సిఐటియు జిల్లా కార్యదర్శి, గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరి వైజ్‌గా వేతనాలు అమలు చేయాలని, రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ ముందు జరుగుతోన్న గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కూడా వందలాది మంది కార్మికులతో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేసి, కలెక్టర్‌కు విన్నతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ ఆండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధని యాకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చిట్యాల రవిచంద్ర, వెంకటేష్, సిఐటియు జిల్లా నాయకులు బచ్చల కూర స్వరాజ్యం, సయ్యద్ రన్ మియా, వెంకన్న, దయానంద్, బిక్షం, రాంబాబు, సైదులు, నారాయణ, గుర్వమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ సేవలు విస్తరించాలి

### -మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

ప్రభాతవార్త సూర్యాపేట:

సూర్యాపేటలో లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరించాలని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ సూర్యాపేట 51వ కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో సూర్యాపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా కొండపల్లి లక్ష్మారెడ్డి, సెక్రటరీగా వెంపటి శభరీనాథ్, కోశాధికారిగా మీలా వంశీలచే ప్రమాణస్వీకారం చేయించి మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్లబ్ సభ్యులను అభినందిస్తూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ పాస్టర్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ జె.జగన్మోహన్ రెడ్డి, గోలి అమరేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడిపూరి వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గండూరి కృపాకర్, జోన్ చైర్మన్ దేవిరెడ్డి రవిందర్‌రెడ్డి, రంగు దిలీప్ కుమార్, బెజగం ఫణికుమార్, రాచకొండ శ్రీనివాస్, ఫిరోజ్ కుమార్‌తో పాటు ఇతర సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.



# ఎంపీగా ఓవైసీ రాజీనామా చేయాలి

## -బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు

తుర్కపల్లి ప్రభాతవార్త:

ఎంపీగా ఓవైసీ రాజీనామా చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ అన్నారు. బుధవారం భారతీయ జనతా యువ మోర్చా తుర్కపల్లి మండల శాఖ అధ్యక్షుడు కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో ఎంపీ ఓవైసీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిన్న పార్లమెంటు ప్రమాణ శ్రీకారం అయిపోగానే పాలస్తీనా జిందాబాద్ అంటూ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చచేసినట్టు తెలిపారు. భారత దేశ ప్రజల ఓట్ల ద్వారా గెలిచి భారత దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా పార్లమెంటు సాక్షిగా నినాదాలు చేయడం భారత రాజ్యాంగాన్ని అవమానపరచడమేనని, ఇలాంటి ఎంపీ ఉండడం దేశానికే ముప్పని, వెంటనే తన ఎంపీ పదవికి రాజీనామా చేయాలని, అలాగే ఎంఐఎం పార్టీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. దేశ ప్రజలను కించపరిచే విధంగా నినాదాలు చేయడం పట్ల



ఎంపీ ఓవైసీ పై కఠిన చర్యలు తీసుకొని ఎంపీ పదవిని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శిలు దయ్యాల కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి మంగు నరసింహా రావు, యువ మోర్చా నాయకులు కానుకుంట రమేష్, కందుకూరి వేణు, ఎలగల భాను తదితరులు పాల్గొన్నారు.




# అర్ష విద్యాధర బిరుదుతో తీగుళ్ల శ్రీనివాస శర్మకు ఘన సత్కారం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు శ్రీ లక్ష్మీ గణపతి ఉపవాసకులు తీగుళ్ల శ్రీనివాస శర్మకు హర్ష విద్యాధర బిరుదుతో సత్కరించి ఆశీర్వాదం పొందారు. మంగళవారం రాత్రి ఆలయంలో భక్తులతో కలిసి ప్రత్యేక సమావేశారం ఏర్పాటు చేసి శ్రీనివాస శర్మకు బిరుదుతో సత్కరించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈనెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు శ్రీ రామకృష్ణ సాయి మందరింలో లక్షల లక్ష్మీ గణపతి హోమం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించినందుకు ఆలయ నిర్వాహకులు భక్తులు బిరుదుతో సత్కరించారు. దంపతులు, భక్తుల అధిక సంఖ్యలో సన్మానం చేసి కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో విశేష ప్రత్యేక పూజలు, నిత్యం ధూప దీప నైవేద్యంతో ఆలయంలో పూజలు చేసి ఆదర్శంగా నిలిచిన ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మకు భక్తులందరూ సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.

# డిసిఓగా పి.నాగమణి బాధ్యతలు స్వీకరణ

భువనగిరి ప్రభాతవార్త:



జిల్లా సహకార శాఖ అధికారిగా పి.నాగమణి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు డిసిఓగా విధులు నిర్వహించిన ప్రవీణ్ కుమార్ నుంచి బదిలీపై వచ్చిన జిల్లా సహాయ శాఖ అధికారి నాగమణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిపిఓ కార్యాలయం సిబ్బంది నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిసిఓను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ అధికారి ప్రవీణన కుమార్, సూపరిండెంట్ ఈశ్వర్, సిబ్బంది బి.శ్రీనివాస్, జి.శ్రీనివాస్, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయంగా పల్లకి సేవ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి మంగళవారం రాత్రి శ్రీ వినాయక స్వామి వారి పల్లకి సేవ జరిగింది. ఆలయ అర్చక స్వావ ులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్య ంలో అర్ష విద్యాధర బిం`ఁదాం కితుడు తీగుళ్ల శ్రీనివాస శర్మ ప్రత్యేకంగా అభిషేక అలంకరణ పూజలు అనంతరం ప్రధాన వీధులలో పల్లకి సేవ సాగింది. శ్రీ స్వామివారిని జపిస్తూ భజనలు చేస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లేబర్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోండి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



ప్రభుత్వ ఉద్యోగులు తప్ప, కూలీలతో పాటు అందరు అర్హతులే, తెల్ల రేషన్ కార్డు తప్పని సరి, ఏడాదికి రూ.22 మాత్రమే, 5 సంవత్సరాలకు రూ.110 మాత్రమే చెల్లించాలని, అవగాహన పెంచుకొని అర్హులందరు ఉపయోగించుకోవాలని రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలోకి చాలా మంది కార్మికులు మాత్రమే చేరవచ్చని అనుకుంటారని, కానే కాదని, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులే అని తెలిపారు. కావున వెంటనే మీ మండలంలోని కార్మిక అధికారి(లేబర్ ఆఫీసర్)ని ఎంపీడీవో/ఎంఆర్వోను సంప్రదించాలని సూచించారు.

# నకిలీ పైపులు విక్రయించిన మర్వాడి షాప్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

## -చర్యలు తీసుకోవాలంటూ వినియోగదారుల

## ఫోరం అధికారులకు విజ్ఞప్తి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో రాందేవ్ ఎలక్ట్రికల్ షాప్ పేరుతో నడిపిస్తున్న మార్వాడి షాప్ నకిలీ పైపులు విక్రయించడంతో బుధవారం వినియోగదారుడు పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గృహంలో నీటి సరఫరా నిమిత్తం వినియోగించే ప్లాస్టిక్ పైపులు పేరొందిన ఆశీర్వాద్ కంపెనీకి చెందిన అంటూ డూప్లికేట్ పైపులను అధిక ధరకు విక్రయించారు. ఈ విషయాన్ని గమనించిన సదరు బాధ్యత వినియోగదారుడు పోలీస్ స్టేషన్‌లో డూప్లికేట్ పైపులను అప్పగించి ఫిర్యాదు చేశారు. ఎస్ఐ సుధాకర్ రెడ్డి నేతృత్వంలో ప్రాథమిక దర్యాప్తు చచేశారు. ఈ సందర్భంలో షాప్‌కు ఎలాంటి లైసెన్స్ కూడా లేదని తేలింది. మార్వాడి షాప్ యజమానిపై కేసు నమోదు చేసి షాప్‌ను సీజ్ చేయాలని అటు పోలీసులను ఇటు వినియోగదారుల బాధ్యత వినియోగదారుడు కోరాడు.

# గ్రామపంచాయతీ కార్మిలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

## -కలెక్టరేట్ ముందు ధర్నా, వినతి పత్రం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:




గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వనతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి పాండు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మధు, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి ప్రాంతంలో ఉన్న యూనిటీ ఫార్మసీ కళాశాల, రాచకొండ పోలీస్ కమిషనరేట్ వారి సౌజన్యంతో ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం దృష్టిలో ఉంచుకొని బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు రాయగిరి బస్టాప్ దగ్గర రోడ్డుపై మానవహారం నిర్వహించి మాదకద్రవ్యాల వ్యతిరేకతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి, రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ సంతోస్ కుమార్, యూనిటీ కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ పి.గోవర్ధన్ రెడ్డి, యూనిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, యూనిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ దండోరా కరపత్రం ఆవిష్కరణ

రాజాపేట ప్రభాతవార్త:



మాదిగ దండోరా రథో త్సవ ాలను విజయవంతం చేయ ాలని కోరుతూ బుధవారం ఎవ మ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాల మేరకు వచ్చే నెల జూలై 7న మాదిగ దండోరా రథోత్సవ కార్యక్రమం విజయ వంతం కోరు తూ కరపత్రాన్ని ఆవిష్కరిం చారు. రాజాపేట మండల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ దుబ్బాసి శీను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొలిపాక యాదగిరి, మండల ఉపాధ్యక్షులు మోత్ పల్లి స్వామి, దుబ్బాసి రాజు, కర్ణాకర్, గణేష్, అమరేందర్ పాల్గొన్నారు.

# మత్తుకు లోనైతే బ్రతుకు చిత్తవుతుంది

### సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 26 ప్రభాతవార్త






మాదక ద్రవ్యాల వినియోగానికి బానిసలైతే ఆ వ్యక్తి బ్రతుకు చిత్తవుతుందని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా గంజాయి రవాణా ఎక్కువైనట్లు మీడియా ద్వారా తెలుస్తుందని ఇది దేశ ప్రజల భవిష్యత్‌కు అత్యంత ప్రమాదకర సూచిక అన్నారు. మాదక ద్రవ్యాల రవాణను, అమ్మకం, కొనుగోళ్లను బావి భారత పౌరులుగా విద్యార్థులు అడ్డుకొని వారిని చట్టానికి పట్టించి డ్రగ్ మాదక ద్రవ్య రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండటం ద్వారా బంగారు ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల కేసులలో ముద్దాయిగా ఉంటే అతను జైలు నుండి బయటకు రావడం కష్ట సాధ్యమని అలాగే కేసు విచారణలో అతనిపై నేరం నిరూపణ అయితే కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. తనను, తన సోదరుడిని మా తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే చదివించడం జరిగిందన్నారు. ఎంతో కష్టపడి ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తూ మేము స్థిరపడ్డామన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదవడం చిన్నతనంగా భావించవద్దని, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న వారందరు ఎక్కువ శాతం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివి ప్రయోజకులయ్యారని అందుకే ప్రభుత్వ కళాశాలలో చదవడం గొప్పగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు ఎం.ఎస్.రాఘవరావు, కుక్కడపు సైదులు, బానోతు శంకర్‌నాయక్, షేక్ సైదాహుస్సేన్, డిగ్రీ కళాశాలప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.డి.ఆర్.ఎస్ ప్రసాద్, హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు, ఎస్ఐ ముత్తయ్య, పారాలీగల్ వాలంటీర్లు,న్యాయసేవ అదికార సంస్థ సిబ్బంది శ్యామ్‌కుమార్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# 1 లక్ష 10 వేల 490 మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు సిద్ధం

### ఏపివో కన్నెకంటి శైలజ

మేళ్లచెరువు జూన్ 26 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన ఉపాధి హామీ మండల స్థాయి సమావేశంలో ఉపాధి హామీ మండల స్థాయి సమావేశంలో ఏపివో కన్నెకంటి శైలజ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా 1 లక్ష 10వేల 490 మొక్కలను నాటేందుకు ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి కుటంబానికి తమ ఇండ్లలో పెంచుకునేందుకు 6 మొక్కలు అందజేస్తామని, మొత్తం మీద ఇండ్లలో పెంచుకునేందుకు 65,490 మొక్కలను కేటాయించామని, గ్రామాలల్లో రోడ్లకు ఇరువైపులా, ప్రభుత్వ పాఠశాలల్లో, కార్యాలయాల్లో, దేవాలయాల్లో, వివిధ ప్రధాన కూడళ్లలో 45 వేల మొక్కలను నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. గ్రామాల్లో రహదారులకు ఇరువైపులా వివిధ కార్యాలయాల్లో మొత్తం మీద ఇప్పటికే 15 ప్రాంతాల్లో 3,240 గుంతలు తీయించామని, ఇంకా 56 ప్రాంతాలను గుర్తించామని, మొత్తం మీద 45 వేల గుంతలు తీయించి మొక్కలు నాటే ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబ సభ్యులు 6 మొక్కలను నాటాలని కోరారు. ఇండ్లలో ఉసిరి, మునగ, గన్నేరు, మందార, గోరింట, జామ, వివిధ రకాల ఉపయోగపడే మొక్కలు సిద్ధం చేశామని, రోడ్లకు ఇరువైపులా కానుగ, జిల్ మోహరా, సీమ తంగేడ, తైకోబ్రా, నీడ నిచ్చే మొక్కలను సిద్ధం చేశామన్నారు. మొక్కలను నాటేందుకు, శ్రద్ధగా పెంచేందుకు ప్రతి ఒక్కరు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మండలంలో హరితహారం కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అన్ని శాఖల సిబ్బంది, అన్ని పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళ సంఘాలు, గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు. అన్ని గ్రామాల కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ వాడకంలో అనేక భద్రతలను శ్రద్ధగా పాటించాలి

మేళ్లచెరువు జూన్ 26 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ఆవరణలో బుధవారం జరిగిన జాతీయ విద్యుత్ వారోత్సవాల ప్రారంభ సభలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశ్రమలో ఉద్యోగులంతా, కార్మికులంతా ప్రతి నిత్యం ప్రతి నిమిషం విద్యుత్ వాడకంలో అనేక భద్రతా సూత్రాలను శ్రద్ధగా పాటించి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. విద్యుత్ భద్రత అనుసరించడం ద్వారా జీవితాలను రక్షించుకోండి అనే నేటి ప్రభుత్వ స్లోగన్ గురించి సుదీర్ఘంగా వివరించారు. ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ పరికరాల వద్ద విద్యుత్ వాడకంలో తీసుకోవలసిన భద్రత జాగ్రత్తలన్నీ అమలు చేయాలని, విద్యుత్ పరికరాల వద్ద నిర్లక్ష్య వైఖరి అవలంబించవద్దని, ప్రతి ఒక్కరు విద్యుత్ వాడకం విషయంలో మనసు పూర్తిగా లగ్నం చేయాలని, పర ధ్యాసతో, పర ధ్యానంతో విద్యుత్ వాడవద్దని కోరారు. పరిశ్రమలతోపాటు ఇండ్లలో కూడా విద్యుత్ వాడకం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. విద్యుత్ వాడకం గురించి తగు జాగ్రతల గురించి కరపత్రాలను ఆవిష్కరించి అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమ అధికారులు ఉత్తమ్‌సింగ్, శ్రీవాత్సవ, వేణుబాబు, సూర్యనారాయణ, డాక్టర్ నాగేశ్వర రావు, శ్రీనివాసరావుతో పాటు అన్ని విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

నేరేడుచర్ల జూన్ 26 ప్రభాతవార్త



నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుడిపాటి లక్ష్మయ్య ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మత్తు పదార్థాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మయ్య మాట్లాడుతూ తాత్కాలిక ఆనందం కోసం సరదాగా ప్రారంభమయ్యే మాదక ద్రవ్యాల వినియోగం క్రమంగా వ్యక్తులను బానిసలుగా మారుస్తుందని, ప్రధానంగా యువత వీటికి అలవాటు పడితే వారి బంగారు భవిష్యత్ అంధకారంగా మారడంతో పాటు వారి కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. యువత గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటుపడి బానిసలుగా మారుతున్నారని వారిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే త్వరగా కోలుకుంటారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా గణపతిస్వామివారి సన్నిధిన సహస్రనామ అర్చనలు, అభిషేకములు

మేళ్లచెరువు జూన్ 26 ప్రభాతవార్త

స్థానిక శ్రీఅరకల గణపతిస్వామివారి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సందర్భంగా గణపతి స్వామివారికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఉచిత విద్యుత్ అందజేయాలి

నేరేడుచర్ల జూన్ 26 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒకటైన పేదలకు గృహ వినియోగదారులకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అందజేయాలని తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకటయ్య బుధవారం కోరారు. రేషన్ కార్డులు లేకపోవడంతో అర్హులై ఉండి ఉచిత విద్యుత్ పొందలేక పోవడం బాధాకరమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల నుండి రేషన్ కార్డు మంజూరు చేయనందున కార్డు పొందని నిజమైన అర్హులైన వినియోగదారులు ఉచిత కరెంటు పథకం వర్తించక బిల్లు చెల్లిస్తూ తీవ్రంగా నష్టపోతునార్నరని ప్రజా పాలన దరఖాస్తు రశీదు, కరెంట్ బిల్లు, ఆధార్ కార్డుతో బాటుగా రేషన్‌కార్డు కూడా సంబంధిత విద్యుత్ శాఖవారి ద్వారా ఆన్‌లైన్ చేయమంటున్నందున గత పదేళ్ల నుండి దరఖాస్తు ఇవ్వబడి కార్డు పొందని విషయం అధికారులకు, ప్రభుత్వానికి తెలిసి కూడా రేషన్ కార్డు నమోదు చేయమనే నిబంధన పెట్టడం పట్ల పేదలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి ఉచిత కరెంటు మంజూరు కొరకు రేషన్ కార్డు లేకున్నా వర్తించే విధంగా సవరణ చేయాలని కోరారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం




**తిరుమలగిరి ప్రభాతవార్త:**

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వాటికి బానిసగా మారి జీవితాలు నాశనం చేసుకోవద్దని సీఐ రఘువీర్ రెడ్డి అన్నారు. బుధవారం తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో యాంటీ నేషనల్ డ్రగ్స్ డే సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రగ్స్ పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ గంజాయి మత్తు మద్యపానం, ధూమపానం అలవాటు పడి వాటికి బానిసగా మారి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. డ్రగ్స్ వినియోగం విష ప్రయోగం లాటింది. ఇది అత్యంత ప్రమాదకరం, కుటుంబ వ్యవస్థలను విచ్ఛిన్నం చేస్తుంది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న సంఘవిద్రోహశక్తుల చేతిలో యువత జీవితాలు చిన్న భిన్నం అవుతున్నాయి. తెలిసి తెలియని వయసులో వాటి బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కొందరు కావాలనే తమ అక్రమ సంపాదన కోసం యువతకు డ్రగ్స్ అంటగడుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ గౌడ్, కానిస్టేబుల్ వెంకన్న, సైదులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడికి మాతృవియోగం

**శాలిగౌరారం ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అడ్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య తల్లి భూపతి బక్కమ్మ(85) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అడ్లూరు గ్రామానికి చేరుకొని మృతురాలి పార్థివ దేహానికి పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నిమ్మల కృష్ణయ్య, వేముల గోపీనాథ్, నల్లగొండ శ్రీను, గరిగంటి శంకర్, మిర్యాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**




కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. పట్టణ కేంద్రంలో బుధవారం పీఏసిఎస్ సర్వసభ్య సమావేశం ఆ సంఘం చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరై మాట్లాడారు. రైతులకు అన్ని రకాల రుణాలు అందించే వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. రైతులకు రుణమాఫీ, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు త్వరలో అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. భూ సమస్యలపై నియోజకవర్గ స్థాయిలో ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి రైతుల భూ సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ అంజయ్య, సీఈఓ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## చెక్ డాం నిర్మించే స్థలాన్ని పరిశీలించిన ఐబీ అధికారులు



**తిరుమలగిరి ప్రభాతవార్త:**

మండలంలోని తాటిపాము వస్తాకొండూరు దారిలో బిక్కేరువాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి స్థలాన్ని ఐబీ అధికారులు బుధవారం పరిశీలించారు. మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి తాటిపాముల గ్రామ కాంగ్రెస్ నాయకులు బిక్కేరు వాగుపై చెక్ డ్యామ్ నిర్మించాలని వినతిపత్రం అందజేసిన సంగతి విధితమే. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఐబీ అధికారులు వెంటనే స్పందించి చెక్ డాం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. స్థల పరిశీలనలో ఐబీ ఈఈ విజయకుమార్, డి.సత్యనారాయణ, జెఈ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర యాదగిరి, నాయిని అంజయ్య, పరశురాములు, బోయపెల్లి కిషన్, వయ్యముల రమేష్, చెరుకు సోమయ్య, బోయపల్లి రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ తురక కొండలు కుటుంబానికి రూ.63వేల ఆర్థిక సహాయం

### సహాయం అందించిన రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు



**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 26 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ నాయకుడిగా పనిచేసి అనారోగ్యంతో చనిపోయిన తురక కొండలు భార్య నాగమణికి ఐఎన్‌టియు సి అనుబంధ ఆల్ ట్రేడ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు రూ.63వేలు ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తోటి డ్రైవర్ కుటుంబానికి ఆసరాగా నిలిచిన కార్మికులందరినీ అభినందిస్తూ నాయకులు ఒకరికొకరు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌కెవి నియోజకవర్గ అద ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, సిఐటియు నాయకులు పర్వతాలు,ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, నాయకులు సలికంటి జానయ్య, సల్వాది సైదులు, చింతకాయల రాము, మేకపోతుల వీరబాబు,సుబ్బారావు, బాలకృష్ణ, బండా వెంకటరెడి ్డ, మామిడి వీరబాబు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## యువత చెడు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్త పడాలి

**నాగారం 26 ప్రభాతవార్త**




యువత చెడు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని జమిందార్ వలికి వెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా యువకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి హెరాయిన్ కోకాయిన్ లాంటి మత్తు పానీయాలు బారిన పడితే జీవితాలు దుబ్బరంగా మారుతాయని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు శ్రీనివవాస్, రవిందర్, హోంగార్డు నరేందర్, యువకులు సంతోష్, మురళి, పరుశరాములు, అంజనేయులు, గిరి, ఈశ్వర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నాగారం 26 ప్రభాతవార్త**



అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, కిషోర బాలికలకు అందజేసే సంపూర్ణమైన పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగారం మండల ఎంపిడిఓ ధారా శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లల ఎత్తు, బరువులను తూకం వేశారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు బలవర్ధకమైన సంపూర్ణ పౌష్టికాహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించాలన్నారు. పిల్లల పెరుగుదలకు ఆహారం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ, అంగన్‌వాడీ టీచర్ మంజుల, సుశీల, ఏఎన్ఎం లక్ష్మిబాయి, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు

**నాగారం 26 ప్రభాతవార్త**

నాగారం మండలం పసునూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా 27న ధ్వజస్తంభానికి, 28న విగ్నేశ్వర పూజ, పుణ్యా వచనం, అభిషేకం, నవగ్రహ మంటపరాధన, శాంతి కళ్యాణ మహోత్సవం కార్యక్రమాలను కుందుర్తి కృష్ణప్రసాద్ గురుకుల్‌చే నిర్వహిస్తామని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఠాణా ఎదుట క్రిమిసంహార మందు సేవించి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

మిర్యాలగూడ,జూన్ 26 (ప్రభాతవార్త)

పార్లమెంట్ ఎన్నికల సమయంలో తనపై దాడి చేసిన అధికారపార్టీ నాయకులపై కేసు నమోదు చేయకుండా తిరిగి తననే వేధిస్తున్నారనే ఆరోపణతో మాజీ సర్పంచ్ భర్త పోలీస్‌స్టేషన్ ఎదుట క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన దామరచర్ల మండలం వాడపల్లి పోలీస్‌స్టేషన్ ఎదుట బుధవారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల మండలం గణేష్‌పాడ్ గ్రామానికి చెందినమాజీ సర్పంచ్ రమావత్ జ్యోతి భర్త సైదా గ్రామ బీఆర్ఎస్ నాయకుడు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల సమయంల అధికార పార్టీ నాయకులుతనపై దాడి చేశారని మే 13న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే పోలీసులు దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుండా తననే వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ బుధవారం



క్రిమిసంహార మందు సేవించి సెల్ఫీ వీడియోలో తన ఆవేదనను వ్యక్తం చేశాడు. అనంతరం వాడపల్లి పోలీస్‌స్టేషన్ ఎదుట క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడాడ్డు. అది గమనిచిన పోలీసులు వాహనంలో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయమై కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ డీఎస్‌పి కార్యాలయం ఎదుట గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం డీఎస్‌పి రాజశేఖర్‌రాజు సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.

# మృతురాలి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ సాయం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట గ్రామం బంటు గూడెంలో మరణించిన గోలిన నర్సమ్మ కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ బుధవారం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మహేందర్ గౌడ్, నరసింహులు, స్వామి, చింటూ, మహేష్, ప్రశాంత్, బిక్షపతి, నరేష్, రామచంద్రయ్య, నాగరాజు, వినయ్, నవీన్, కనకయ్య, గణేష్, ప్రశాంత్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్య రత్న అవార్డు అందుకున్న డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి,జూన్ 26,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రంలోని 4వ బహుజన సాహిత్య అకాడమీ రైటర్స్ వెస్టర్న్ ఇండియా కాన్ఫరెన్స్-2024 అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని హైద్రాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యరంగంలో ఉంటూ పిఏపల్లి మండలంలోని పలు గ్రామాలలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నందుకు గాను సూర్యహాస్పిటల్ అధినేత డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డికి జాతీయ వైద్య రత్న అవార్డును బహుజన సాహిత్య అకాడమీ జాతీయ చైర్మన్ నల్ల రాధకృష్ణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది,ఈ స దర్భంగా డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో గుర్తించి అవార్డు ఇవ్వడం నాకు చాలా సంతోషకరమని అన్నారు,గ్రామాలలో ఉచిత వైద్యం అందించడానికి నాకు ఇంకా బాధ్యత పెరిగిందని పేదలకు ఎల్లవేళలా వైద్య సేవాలందిస్తానని ఆయన తెలిపారు,నాకు వైద్యరత్న జాతీయ అవార్డు ఎంపికకు సహకరించిన బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు సామాజిక వేత దళితరత్న,బుర్రి వెంకన్నకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 26 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి వారికి మంగళవారం పంచామృతాభిషేకాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనాలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకట చలపతి, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారాచార్యులు, ముదుంబై మనోహరాచార్యులు, గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఏడుగురు గంజాయి విక్రేతల అరెస్ట్

మిర్యాలగూడ, జూన్ 26 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ పట్టణంలోని అగ్రిగోల్డ్‌వెంచర్‌లో గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు ముఠా సభ్యులను బుధవారం మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.మిర్యాలగూడ డీఎస్‌పి రాజశేఖర్‌రాజు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపిలోని మాచర్లకు చెందిన బత్తుల వెంకటేష్ అక్రమంగా గంజాయి తెచ్చి పట్టణంలో చిన్న పొట్లాలుగా చేసి అధిక ధరలకు అమ్ముతున్నాడు. అందుకోసం పట్టణంలోని వేర్వేరు వార్డులకు చెందిన యువకులు శ్రీకాంత్, మని, మహేష్, సుధీర్, సునీల్, సాయిలను ఏజెంట్లుగా ఏర్పాటు చేసుకొని వారి సాయంతో పట్టణంలో గంజాయి పొట్లాలు విక్రయిస్తున్నాడు. బుధవారం గుర్తుతెలియని వ్యక్తులు 100కు ఫోన్ చేసిసమాచారం ఇవ్వగా వన్‌టౌన్ సిఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా దాడులు చేయగా ఏడుగురు నిందితులు పట్టుబడ్డారని, వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఆలేరు (ప్రభాతవార్త):



ఆలేరు మండల కేంద్రం శారాజిపేట గ్రామంలో ఇటీవల పాడి రైతు నార్మల్ మదర్ డైరీ సభ్యురాలు బీదని నర్సమ్మ మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకొని నార్మల్ మదర్ డైరీ చైర్మన్ బత్తుల నరేందర్ రెడ్డి మదర్ డైరీ యూనియన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో పాడి రైతు మరణిస్తే యూనియన్ తరపున ఇచ్చే ఆర్థిక సహాయాన్ని 5వేల నుండి రూ. 10వేలకు పెంచామని తెలిపారు. పాడి రైతులకు సహకార సంఘాలకు మాత్రమే పాలు సరఫరా చేయాలని, ప్రైవేటు డైరీలు రేటు విషయంలో అరకొర వ్యత్యాసం చూపిస్తూ, వెన్న శాతం నమోదు, పాల బిల్లు చెల్లింపుల్లో పాడి రైతులకు నష్టాన్ని కలిగిస్తారని ఆ విషయాన్న రైతులంతా గమనించి మదర్ డైరీ యూనియన్‌కు మాత్రమే పాలు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు పి.సత్యనారాయణ, మొరిగాడి ఉప్పలయ్య, చిలుకు అంజయ్య, దూదల ఆంజనేయులు, పాడి రైతులు పాల్గొన్నారు.

# రాజాపేట పాల సొసైటీ చైర్మన్‌గా సందుల భాస్కర్ గౌడ్

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండల కేంద్రంలోని మదర్ డైరీ పరిధిలోని పాల సొసైటీ చైర్మన్‌గా సంధిల భాస్కర్ గౌడ్ ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన చైర్మన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చెప్పారు. నూతన డైరెక్టర్లుగా అమ్మపురం పద్మ, చెలిమలపల్లి నాగరాజులు ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులతోపాటు కాంగ్రెస్ బీజేపీ ఇతర పార్టీల నాయకులు ఎన్నికకు కృషి చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం సందుల భాస్కర్ గౌడ్‌ను పలువురు ప్రజాప్రతినిధులు అన్ని పార్టీల నాయకులు, డైరెక్టర్లు, పాడి రైతులు పలువురు అభినందించి సత్కరించారు.

# పాల సంఘం చైర్మన్ మారెడ్డి కొండల్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):



యాదగిరిగుట్ట మైలారిగూడెం పాల సంఘం చైర్మన్‌గా మాజీ ఉపసర్పంచ్ మారెడ్డి కొండల్ రెడ్డి రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మెతుకు భాస్కర్ రెడ్డి తెలిపారు. అలాగే నూతన డైరెక్టర్లుగా గౌడ మల్లేష్, పసుల లావణ్య ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బండి ముత్యాలు, బండి రమేషన, ఒగ్గు వెంకటేష్, గుండపల్లి బాలరాజు, పాడి రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మారెడ్డి కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. పాల సంఘం అభివృద్ధికి నేను ఎప్పుడు కృషి చేస్తానని, పాడి రైతులకు అండగా ఉంటానని అన్నారు. అలాగే తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు పాడిరైతులకు ధన్యవాదాలు తెలిపారు.

# అసదుద్దీన్ ఓవైసీ దిష్టిబొమ్మ దహనం

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో ఎంఐఎం పార్టీకి చెందిన హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తన ప్రమాణ స్వీకారం అనంతరం జై పాలస్తీనా అంటూ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం పట్టణ కేంద్రంలోని రైతు బజార్ వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో అసదుద్దీన్ ఓవైసీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఓవైసీ చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని వెంటనే తన ఎంపీ పదవికి రాజీనామా చేయించాలని, అలాగే ఎంఐఎం పార్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శులు కొలిచెలిమ మల్లికార్జున్, రత్నపురం



ప్రవీణ్‌కుమార్, కందాడి శ్రీధర్, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు రావుల సంతోష్, నమిల నందు, కొత్త మహేందర్, కడారి కృష్ణ, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేవ జిల్లా కన్వీనర్‌గా నరసింహా నాయక్ నియామకం

తుర్కపల్లి ప్రభాతవార్త:



కేంద్ర కమిటీ తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేవా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్‌గా తుర్కపల్లి మండలం మోతీరాం తండాకు చెందిన డి.నరసింహా నాయక్‌ను నియమిస్తున్నట్లు వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు భుక్య సంజీవ నాయక్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్‌గా ఎన్నికైన నరసింహా నాయక్ మాట్లాడుతూ.. సేవాలాల్ సేన అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# పట్టణాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

**పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి**

**త్రాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**మున్సిపాలిటీలలో ప్రజాపాలన హెల్ప్ డెస్క్‌లు**

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

ప్రభాతవార్త సూర్యాపేట:
జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను సర్వాంగ సుందరంగా ఉంచాలని ఆదిశగా మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీర్లు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీర్లతో మున్సిపాలిటీలలో అమలు అవుతున్న కార్యక్రమాలు, చేపట్టిన పనులు, అమృత్, ఎస్‌బిఎం, 15 ఫైనాన్స్, పట్టణ ప్రగతి నిధుల పనులపై అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకతో కలిసి పాల్గొని సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వార్డులలో నిరంతర పారిశుధ్య పనులు చేపట్టాలని, సిబ్బంది డ్రెస్ కోడ్ తప్పక వినియోగించాలని సూచించారు. అన్ని మున్సిపాలిటీలలో త్రాగునీరు, స్ట్రీట్ లైటింగ్ అలాగే ఇంటిపన్ను, నీటి పన్ను వసూళ్లలో వేగం పెంచాలని సూచించారు.

ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ హోర్డింగ్‌ల నిర్వహణ, పట్టణ ప్రకృతి వనాల నిర్వహణ, ధోబీ ఘాట్ నిర్వహణ తదితర అంశాలపై ఈ సందర్భంగా సమీక్షించారు. ఎన్నికలు పూర్తి అవ్వడంతో అన్ని మున్సిపాలిటీలలో ప్రజాపాలన హెల్ప్ డెస్క్‌లు ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్లు సూర్యాపేట శ్రీనివాస్, కోదాడ రమాదేవి, హుజూర్ నగర్ శ్రీనివాస్, నెరేడుచర్ల అశోక్ రెడ్డి, తిరుమలగిరి బుచ్చిబాబు, మున్సిపల్ ఇంజనీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



ప్రభాతవార్త, సూర్యాపేట:
యువత మత్తు పదార్ధాలకు లోనవ్వకుండా దూరం ఉండాలని, ఆదిశగా అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాలు అక్రమ రవాణా, వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద నుండి సద్దల చెరువు ట్యాంక్ బ్యాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కొత్త బస్టాండ్ నుంచి గాంధీ బొమ్మ, ఎంజీ రోడ్డు, సద్దల చెరువు వరకు మత్తు పదార్ధాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ డ్రగ్స్ ప్రోగ్రాం మిషన్ పరివర్తన పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎల్ఎస్పీ ఎం.నాగేశ్వరరావు, డీఎస్పీ రవి కుమార్, డీఎం అండ్ హెచ్ఓ కోట చలం, డిఐఈఓ కృష్ణయ్య, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, ఎక్సైజ్ జిల్లా ఆఫీసర్ లక్ష్మ నాయక్, డిపిఆర్‌వో రమేష్ కుమార్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, కళాశాల విద్యార్థులు, జిల్లా సంక్షేమ అధికారి, కార్యాలయ సిబ్బంది, కళాశాల ప్రొఫెసర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మాదకద్రవాల రహిత జిల్లాగా మార్చడానికి అందరూ కలిసికట్టుగా కదలి రావాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూన్ 26:
మాదకద్రవ్యాలకు బానిస కావడం వల్ల యువత జీవితాన్ని కోల్పోతుందని, నల్గొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో అందరి సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో మాదకద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు ఏర్పాటు చేసిన ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జెండా ఊపి ప్రారంభించారు. క్లాక్ టవర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. జిల్లాలో మత్తుమందులు అన్నవి కనపడకూడదని చెప్పారు. ఇందుకుగాను అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నల్గొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పిల్లలు మత్తుకు బానిస కాకుండా మొదట తల్లిదండ్రుల్లో అవగాహన రావాలని అన్నారు. పర్యవేక్షణ చేయకపోవడం వల్లే పిల్లలు చెడు వైపు చూస్తున్నారని అన్నారు. చదువుకునే యువత మత్తుకు బానిస కావద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు, లైన్స్ క్లబ్ వాకర్స్ అసోసియేషన్, డాక్టర్స్ అసోసియేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ 12 బెటాలియన్ పోలీసులు నల్గొండ పట్టణ పుర ప్రముఖులు జిల్లా పరిషత్ ఐఈడీఎస్ డిఆర్డిఏ గిరిజన అభివృద్ధి శాఖ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ దీప్తి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, జెడ్పీటీసీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, ఐసిడిఎస్ పిడి సక్కుబాయ్, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ అమరేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ చైర్మన్ కె.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# చచ్చిన కోళ్లను తిన్న కుక్కలు మనుషులపై దాడి

**కోళ్ల కళేబరాలు పంట పొలాల్లో పోస్తున్న యజమానులు**

**వాటిని తిన్న కుక్కలు రైతులపై దాడులు**

**కుక్కల బెడదనుండి కాపాడాలని గడియ గౌరారం రైతుల ఆవేదన**





**చింతపల్లి, 26జూన్,(ప్రభాతవార్త):**
చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామ పరిధి బోరబండ వద్ద గల వికాస్ హార్వెచర్ కోళ్లఫామ్ యజమాని తన ఫామ్‌లో చనిపోయిన కోళ్లను నిర్లక్ష్యంగా పంట పొలాల్లో వేయడంతో వాటిని తిన్న కుక్కలు , రైతులు,గ్రామ ప్రజలపై దాడి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తెల్లవారుజామున పొలాల్లోకి వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నామని,జన సంచారం లేని చోట చచ్చిన కోళ్లను ఖననం చేయాలనే ఇంగిత జ్ఞానం కూడా లేకుండా ఇలా పడేయడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కుక్కల దాడుల్లో ఇప్పటికే రెండు లేగదూడలు మరణించాయని, మళ్లీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కోళ్లఫారం యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**కంబాలపల్లి గిరి గ్రామస్తుడు**



వికాస్ హార్వెచర్ కోళ్లఫామ్ యజమాని తన ఫామ్‌లో చనిపోయిన కోళ్లను నిర్లక్ష్యంగా పంట పొలాల్లో పడేయడంతో వాటిని తిన్న కుక్కలు పచ్చి మాంసానికి మరిగి పొలాల్లో పని చేసుకునే రైతులపై దాడి చేస్తున్నాయి.ఒంటరిగా పొలాల్లో పని చేసుకోవాలన్నా ఇబ్బందులకు గురవుతున్నాము.అధికారులు స్పందించి ఈ సమస్యనుండి కాపాడాలి.

**గునమోని కొండల్ యాదవ్ గ్రామస్తుడు**



పలుమార్లు కోళ్లఫారం యాజమాన్యానికి కోళ్లను అలా పడవేయవద్దని చెప్పినా పెడచెవిన పెడుతున్నారు. పంట పొలాల్లో కోళ్లను పడవేయడం తో కుక్కలు వాటిని తిని రైతులపై, గ్రామ ప్రజలపై దాడి చేస్తున్నాయి.ఇటీవల కుక్కల దాడుల్లో రెండు లేగదూడలు మరణించాయి. ఒంటరిగా తిరిగే ప్రజలపై దాడి చేస్తున్నాయి.జిల్లా అధికారులు స్పందించి కోళ్లఫారం యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి.కుక్కల బెడదనుండి ప్రజలను కాపాడాలి.

# జ్ఞాపకశక్తిలో చిచ్చర పిడుగు

**28నెలలకే ఇండియా అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్, సూపర్ టాలెంట్ కిడ్ అవార్డ్, మల్టిపుల్ టాలెంట్ అవార్డ్ పొందిన ఉపాసన**

**స్వాతంత్ర సమరయోధుల పేర్లు, జంతువులు, పక్షుల పేర్లు గుర్తింపు**

**నేరేడుచర్ల జూన్ 26 ప్రభాతవార్త**
అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య సమరయోధుల పేర్లను, జంతువులు, పక్షుల పేర్లను గుర్తించి మల్టిపుల్ యాక్టివిటీలో మల్టిపుల్ టాలెంటెడ్ అవార్డ్, ఇండియా అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్, సూపర్ టాలెంట్ కిడ్ అవార్డ్‌లను నేరేడుచర్లకు చెందిన ఉపాసన సాధించి పలువురు ప్రశంసలు అందుకుంది. నేరేడుచర్లకు చెందినపదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు గుండా రామ్మూర్తి కూతురు అనూష శివప్రసాద్ దంపతుల కూతురు ఉపాసన వయసు 2 సంవత్సరాల 4 నెలలు కాగా50 మంది స్వాతంత్ర్య సమయయోధులను గుర్తించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్‌లో పేరు సంపాదించుకుంది. మల్టిపుల్ యాక్టివిటీలో గుర్తింపు పొంది మల్టిపుల్ అవార్డ్‌ను అందుకొని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అచీవర్‌గా పేరు పొందింది.






భారతదేశం మ్యాప్‌లో 15 రాష్ట్రాలను గుర్తించి, జంతువులు, పండ్లు, కూరగాయల, 45ముక్కల జిగ్సా(ట్రిక్స్ పజిల్‌ను పరిష్కరించింది. అడవి జంతువులు, వ్యవసాయ జంతువులు, పక్షులు, మంచు జంతువులు, సముద్ర జంతువులు, పువ్వుల ఆకారాలు ఇలా 50 రకాల పజిల్స్‌ను సాధించి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో వరల్డ్ బుక్ ఆఫ్ ఎక్సలెన్స్ పేరు సంపాదించింది. సూపర్ టాలెంట్ కిడ్‌గా ఎంపికైంది. కేవలం 2 సంవత్సరాల 4 నెలలకే మాటలు కూడా స క్రమంగా రాని వయసులో స్వాతంత్ర్య సమరయోధులు, జంతువులు,పండ్లు, కూరగాయలు,